



# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## జగన్ నుంచే రాష్ట్రానికి భద్రత కావాలి

- వైసీపీ డ్రామాలు ప్రజలు నమ్మరు
- బొత్స విమర్శలకు మంత్రి నిమ్మల స్ట్రాంగ్ కౌంటర్

## శాంతి సమాజ స్థాపనకు కృషి చేద్దాం: సీఎం చంద్రబాబు



*అమరావతి (చైతన్య రథం):* మహావీర్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'జైన మతస్థుల ఆరాధ్య దైవం... అహింస, సత్యం తదితర పంచ సూత్రాలను ప్రబోధించిన ధర్మ ప్రచార కర్త మహావీర జయంతి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు. మానవాళికి శాంతి, అహింసలతో కూడిన గొప్ప సందేశాన్ని అందించిన మహావీరుని స్ఫూర్తిగా మనందరం శాంతియుత సమాజ స్థాపనకు కృషి చేద్దాం' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.



# ఉత్పత్తికి చేరితేనే లక్ష్యం నెరవేరినట్టు!

- పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలి
- ఉద్యోగాలు పొందినవారి వివరాలతో త్వరలో పోర్టల్
- 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు.
- మంత్రి లోకేష్ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి అంగీకారం
- కొత్తగా రూ.31,167 కోట్లు పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు
- గత ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు
- కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 ఎస్ఐపీబీ సమావేశాలు

### మంగళగిరి 100 పడకల ఆసుపత్రి..

# దేశంలోనే అత్యుత్తమంగా నిర్మాణం



- అత్యాధునిక హంగులతో, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా
- 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో నిర్మాణం
- 13న మంత్రి లోకేష్ శంకుస్థాపన
- ఏడాదిలోగా పూర్తి చేయాలని గడువు
- నెరవేరనున్న మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల




### మంత్రి లోకేష్ చేతుల మీదుగా

## నేడు 1030 మందికి ఇంటి పట్టాలు పంపిణీ



# విపత్తుల సమయంలో కీలకపాత్ర

- స్పేస్ అప్లికేషన్ సెంటర్‌ను సమర్థంగా తీర్చిదిద్దుతాం
- జీఐఎస్ సమాచారాన్ని విశ్లేషించి, సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి
- ఏపీఎస్ఏసీపై మంత్రి నారా లోకేష్ సమీక్ష

### పేదలను ఇబ్బంది పెట్టకుండా..

## మున్సిపాలిటీల ఆదాయం పెంచాలి

- పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలి
- మున్సిపల్ కమిషనర్లకు క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి
- సజావుగా అన్న క్యాంటీన్ల నిర్వహణ
- మున్సిపాలిటీల్లో పెరిగిన పన్ను వసూళ్లు
- వర్క్‌షాప్‌లో మున్సిపల్ మంత్రి నారాయణ

## పెట్టుబడులు రాకుండా జగన్‌రెడ్డి కుట్రలు

వ్యవస్థలను భయపెట్టేలా వ్యవహరిస్తున్నారు
ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు
గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర

## వైసీపీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

- అసభ్యకర భాష కారణంగానే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారు
- అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం
- లో ఓల్టేజ్ సమస్యను అరికట్టేందుకు కొత్తగా సబ్ స్టేషన్లు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టీకరణ

చైతన్యరథం

# ఉత్పత్తికి చేరితేనే లక్ష్యం నెరవేరినట్టు!

- పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలి
- ఉద్యోగాలు పొందినవారి వివరాలతో త్వరలో పోర్టల్
- 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు.
- మంత్రి లోకేష్ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి అంగీకారం
- కొత్తగా రూ.31,167 కోట్లు పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు
- గత ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు
- కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 ఎస్ఐపీబీ సమావేశాలు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంతముఖ్యమో... ఆ పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చడం కూడా అంతే ముఖ్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనుకున్న సమయానికి ఆయా పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించడం అవసరమని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఏదైనా ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడే... ఆ సంస్థ ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభిస్తుందనే తేదీపై స్పష్టత తీసుకోవాలని సూచించారు. ఆ తేదీకి అనుగుణంగా దశల వారీగా ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 5వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. సమావేశంలో 17 సంస్థల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఐ అండ్ సీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఎనర్జీ తదితరరంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయి. తాజా ప్రతిపాదనలతో రూ.31,167 కోట్ల పెట్టుబడులు, 32,633 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటివరకు ఎన్ని సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయి... ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయనేది వివరణాత్మకంగా తదుపరి ఎస్ఐపిబి సమావేశంలో రిపోర్ట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఏ సంస్థ ఎవరెవరికి ఉద్యోగం ఇచ్చిందనే వివరాలతో పోర్టల్ కూడా రూపొందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న ఐటీ అండ్ హెఆర్డీ మినిస్టర్ లోకేష్... ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకే భూమి కేటాయింపులు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరారు. భూములు తక్కువ ధరకు ఇవ్వడం ద్వారా మరిన్ని ఐటీ కంపెనీలను ఆకట్టుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అందుకుతగ్గట్టు ఐటీ పాలసీని సవరించి తీసుకురావాల్సిందిగా సూచించారు.

## ఇప్పటివరకు రూ.4,70,879 కోట్ల పెట్టుబడులు:

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన 5 ఎస్ఐపీబీ సమావేశాల్లో 57 సంస్థలకు సంబంధించి రూ.4,70,879 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపగా, మొత్తం 4,16,688 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించగా, కూటమి ప్రభుత్వం వచ్చాక 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించడం విశేషం.

## 5వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు

1. మా మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విజయనగరం జిల్లా –రూ.2,063 కోట్ల పెట్టుబడులు, 1,000 ఉద్యోగాలు.
2. **ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్:** ఎంపీ సెజ్, నాయుడుపేట –రూ.4,200 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు.
3. **ఎల్జీ వెండర్స్:** శ్రీసిటీ, తిరుపతి జిల్లా –రూ.839 కోట్ల పెట్టుబడులు, 692 మందికి ఉద్యోగాలు.
4. **ప్రొటీరియల్ లిమిటెడ్:** శ్రీసిటీ, తిరుపతి జిల్లా –రూ.1,055 కోట్ల పెట్టుబడులు, 515 ఉద్యోగాలు.
5. **స్నేహ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్:** రూ.459 కోట్ల పెట్టుబడులు, 559 ఉద్యోగాలు.
6. **పెట్రా సిలికాన్ ప్రైవేట్ లిమిటెడ్:** శ్రీ సత్యసాయి జిల్లా –రూ.585 కోట్ల పెట్టుబడులు, 477 ఉద్యోగాలు.
7. **డిక్సాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్:** తిరుపతి జిల్లా, కడప జిల్లాలు.
8. **రామ్కో సిమెంట్స్:** నంద్యాల జిల్లా –రూ.478 కోట్ల పెట్టుబడులు, 550 ఉద్యోగాలు.
9. **హెచ్ఎఫ్సీఎల్ –ఎంఎండబ్ల్యుఎల్:** శ్రీ సత్యసాయి జిల్లా –రూ.1,198 కోట్లు, 870 ఉద్యోగాలు.
10. **టాప్‌స్టోన్ మెటల్స్, అలాయ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్:** శ్రీకాకుళం జిల్లా –రూ. 32 కోట్లు, 200 మందికి ఉద్యోగాలు.
11. **టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్:** విశాఖపట్నం –రూ.1,370 కోట్ల పెట్టుబడులు, 12,000 ఉద్యోగాలు.
12. **ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్:** విశాఖపట్నం –రూ.5,728 కోట్ల పెట్టుబడులు, 2,500 ఉద్యోగాలు.
13. **జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్:** కర్నూలు జిల్లా, 88 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్, రూ. 660 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు.
14. **రెన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్:** అనంతపురం జిల్లా, 540 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్, రూ.3,000 కోట్ల పెట్టుబడులు, 1,860 ఉద్యోగాలు.
15. **చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్:** తిరుపతి జిల్లా, 700 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.2,450 కోట్ల పెట్టుబడులు, 2,400 ఉద్యోగాలు.
16. **చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్:** శ్రీ సత్యసాయి జిల్లా, 2,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.7,000 కోట్ల పెట్టుబడులు, 6,900 ఉద్యోగాలు.

# సమర్థంగా స్పేస్ అప్లికేషన్ సెంటర్

- విపత్తుల సమయంలో కీలకపాత్ర పోషించాలి
- జీఐఎస్ సమాచారాన్ని విశ్లేషించి, సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి
- ఏపీఎస్ఏసీపై మంత్రి నారా లోకేష్ సమీక్ష



ఉండవల్లి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎస్ఏసీ)ను సమర్థవంతంగా తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీఎస్ఏసీ విభాగం అధికారులతో ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఏసీ చేపట్టిన పలు ప్రాజెక్టుల వివరాలను, పైప్ లైన్‌లో ఉన్న ప్రాజెక్టుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. వరదలు, తుఫాన్లు వంటి విపత్తుల సమయంలో ఏపీఎస్ఏసీ రియల్ టైం డేటాను ప్రభుత్వానికి అందించి కీలకపాత్ర పోషించాలన్నారు. విపత్తు నిర్వహణ సంస్థతో కలిసి పనిచేయాలని ఆదేశించారు.

అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుని జీఐఎస్ సమాచారాన్ని విశ్లేషించి, సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. నాణ్యమైన, కచ్చితమైన జీఐఎస్ సమాచారాన్ని ఇస్రో, గూగుల్ వంటి సంస్థల నుంచి సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ సెక్రటరీ కాటమనేని భాస్కర్, ఐఎఫ్ఎస్ స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, సైంటిస్టులు ఏ.కన్నన్, జి.ప్రసాదరావు, వాణి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## మహావీర్ జయంతి... మంత్రి లోకేష్ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): భగవాన్ మహావీర్ జయంతి సందర్భంగా జైన సోదరులకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోని సమస్త ప్రాణుల పట్ల కరుణ చూపాలని భగవాన్ మహావీర్ బోధించారని గుర్తుచేశారు. శాంతి, సహనం, సమ్యక్ జ్ఞానం అనే విలువలు మానవాళికి బోధించిన మహావీరుని జీవిత సందేశం అందరికీ ఆదర్శం అని మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

## మంత్రి లోకేష్ చేతుల మీదుగా నేడు 1030 మందికి ఇంటి పట్టాలు పంపిణీ

అమరావతి (చైతన్యరథం): మన ఇల్లు – మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలో శుక్రవారం మొత్తం 1030 మందికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇంటిపట్టాలు పంపిణీ చేయనున్నారు. ఉదయం 9 గంటల నుండి మంగళగిరి డాన్‌బాస్కో స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రాంగణంలో పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం మొదలవుతుంది. సాయంత్రం 6 గంటల వరకూ ఈ కార్యక్రమం జరుగుతుంది. ఉదయం రత్నాల చెరువు ప్రాంతానికి చెందిన 600 మందికి, మధ్యాహ్నం మహానాడు ప్రాంతానికి చెందిన 430 మందికి... మొత్తం 1030 మందికి మంత్రి లోకేష్ ఇంటి పట్టాలు అందిస్తారు.

చైతన్యరథం

## మంగళగిరి 100 పడకల ఆసుపత్రి..

# దేశంలోనే అత్యుత్తమంగా నిర్మాణం

- అత్యాధునిక హంగులతో, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా
- 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో నిర్మాణం
- 13న మంత్రి లోకేష్ శంకుస్థాపన
- ఏడాదిలోగా పూర్తి చేయాలని గడువు
- నేరవేరనున్న మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల




మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి ప్రజల 30ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసన సభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచేలా ఇప్పటికే ఆసుపత్రి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన ఆదివారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

### దేశంలోనే అత్యుత్తమంగా..

ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేష్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

### 1,15,000 చదరపు అడుగుల్లో..

చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్ లో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటుచేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్‌తో పాటు, మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

### యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేష్

యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో అంతగా కొట్లాడి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేష్ పేర్కొన్నారు. అన్నట్లుగా రాష్ట్రంలోనే మూడో భారీ మెజార్టీ సాధించడంతో మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు.

### మంగళగిరి ప్రజల దశాబ్దాల కల

1986లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ అన్న ఎన్టీఆర్ మంగళగిరిలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించారు. కాలక్రమేణా ఆసుపత్రి నిరాదరణకు గురికావడంతో కేవలం ఓపీ సేవలకు మాత్రమే పరిమితమైంది. అనేక సంవత్సరాలుగా మంగళగిరి ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచాలంటూ ప్రజలు ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి డిమాండ్ చేస్తున్నారు. వివిధ సందర్భాల్లో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ఎంతోమంది పాలకులకు వినతి పత్రాలు సమర్పించారు. అయినా ఫలితం లేదు. మంత్రి నారా లోకేష్ రాకతో ఆసుపత్రి కల సాకారం కానుంది. మంగళగిరిలో ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి భవనం శిథిలం కావడం, ఇతర ఇబ్బందుల నేపథ్యంలో ప్రభుత్వ వైద్యశాలను చినకాకానికి మార్చి వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి స్థలాన్ని కేటాయించడం జరిగింది.

### అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా మంగళగిరి

దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషిచేస్తున్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో మూడువేల మందికి శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో రూ.వెయ్యికోట్ల ఆస్తిపై శాశ్వత హక్కు కల్పిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందించేందుకు త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. వీటితో పాటు చెరువులు, పార్క్‌లు అభివృద్ధి చేయనున్నారు. కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ భవనాలు నిర్మించనున్నారు. ఎన్నికలకు ముందే మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 26 అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నారా లోకేష్ ప్రజల మనస్సు గెలుచుకున్నారు.

# వైసీపీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

- అసభ్యకర భాష కారణంగానే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారు
- అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం
- లో ఓల్టేజ్ సమస్యను అరికట్టేందుకు కొత్తగా సబ్ స్టేషన్లు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టీకరణ



తణుకు (చైతన్యరథం): రాష్ట్రంలో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి, పశ్చిమ గోదావరి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గురువారం ప.గో జిల్లా తణుకులో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటించారు. నియోజకవర్గంలో రూ.23 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఇరువురు మంత్రులు శంకుస్థాపన చేశారు.

స్థానిక శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు రామరాజుతో కలిసి తణుకు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో నిర్మాణం పూర్తయిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. నాణ్యమైన విద్యుత్ కోసం వేల్పూరులో 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు.

### వైసీపీకి ఇంకా బుద్ధిరాలేదు...

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుంటే.. వైసీపీ అనవసర రాద్ధాంతాలకు తెర తీస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు చాలా స్పష్టమైన తీర్పు ఇచ్చినా, బుద్ధి తెచ్చుకోకుండా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పోలీసులపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బట్టలిప్పుతామని ఒకరు అంటే, చంపుతామని మరోకరు బెదిరిస్తున్నారని వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో ఇలా ఇష్టం వచ్చినట్లు మాట్లాడినందుకే ఇలాంటి పరిస్థితి వచ్చిందని గుర్తు చేశారు.

గత వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థల్ని భ్రష్టు పట్టించి సర్వ నాశనం చేసిందని మండిపడ్డారు. తణుకు మున్సిపాలిటీ పరిధిలో టీడీఆర్ బాండ్లలో అవినీతికి పాల్పడి వైసీపీ నేతలు కోట్ల రూపాయిలు దండుకున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మున్సిపల్ వ్యవస్థని ప్రక్షాళన చేసి మున్సిపాలిటీల అభివృద్ధికి బాటలు వేస్తున్నామని వివరించారు. తణుకు పరిధిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం రెండు సబ్ స్టేషన్లు మంజూరు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం గుంతలు పడిన రోడ్లను పట్టించుకోకుండా ప్రజలకు నరకం చూపించిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు రూ. 861 కోట్లతో రోడ్లపై గుంతలు పూడ్చిందని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు.

చైతన్యరథం

## పేదలను ఇబ్బంది పెట్టకుండా...

# మున్సిపాలిటీల ఆదాయం పెంచాలి

- పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలి
- మున్సిపల్ కమిషనర్లకు క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి
- సజావుగా అన్న క్యాంటీన్ల నిర్వహణ
- మున్సిపాలిటీల్లో పెరిగిన పన్ను వసూళ్లు
- వర్క్‌షాప్‌లో మున్సిపల్ మంత్రి నారాయణ




విజయవాడ (చైతన్యరథం): మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణలో, ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో గురువారం మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాపును నిర్వహించారు. ఆ వర్క్ షాపుకు ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే విధంగా మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించి వారికి కావలసిన నిధులను వారే సంపాదించుకునే విధంగా అన్ని మున్సిపాలిటీల్లో పన్నుల రాబడి పెంచేలా పనిచేయాలన్నారు. మున్సిపల్ శాఖపై ప్రజల్లో సంతృప్తి శాతం పెరిగేలా మున్సిపల్ కమిషనర్లు పనితీరు ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు శాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్‌లతో పాటు తాగు నీరు, వీధి దీపాలు, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. పేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు పెరిగేలా కృషి చేయాలన్నారు.

### పెరిగిన పన్ను వసూళ్లు

గతేడాది కంటే ఈ సంవత్సరం పన్నుల వసూళ్లు రూ.500 కోట్లు పెరిగాయంటూ మున్సిపల్ సిబ్బందికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మున్సిపాలిటీల్లో రోజువారీ కార్యకలాపాల నిర్వహణకు పన్నుల వసూలు చాలా కీలకం అన్నారు. పన్నుల ఆదాయంతో అనవసరమైన భవనాలు నిర్మించకుండా ఆ నిధులను ప్రజలకు కనీస వసతుల కల్పనకు మున్సిపాలిటీలు ఖర్చు చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయాన్ని ఆయా మున్సిపాలిటీలకే ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గుంటూరులో కుక్క కరిచి బాలుడు మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. 200 రోజులలోపు కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. మున్సిపాల్టీల్లో ఎస్టాబ్లిష్‌మెంట్, మౌలిక వసతుల కల్పన ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో 2014-19 మధ్య పన్నుల వసూళ్లలో కొత్త విధానాన్ని అమలు చేసామన్నారు. దానివల్ల నెల్లూరు మున్సిపాలిటీలో రూ.1,067 కోట్లు రెవెన్యూ ఖర్చు పోగా రూ.40 కోట్ల రూపాయలు మిగుల ఆదాయం అప్పట్లోనే తీసుకురాగలిగామన్నారు. దీన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా ఖర్చుపెట్టే వెసులుబాటు నెల్లూరు మున్సిపాలిటీకి లభించిందన్నారు.

### ఉత్తమ విధానాల అమలు

2014-19 మధ్య మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా తానే పని చేశానని ఆ సమయంలో రూపాయి కూడా మున్సిపాలిటీల్లో పన్నులు పెంచలేదన్నారు. లీకేజీలను అరికట్టి ఆదాయం పెంచామన్నారు, దానివల్ల 700 కోట్ల రూపాయల ఆదాయం లభించిందన్నారు.. నెల్లూరు మున్సిపాలిటీలో అప్పట్లో రూ.1,500 కోట్ల వరకు ఎస్సీ ఎస్టీ నిధులుఅందుబాటులో ఉన్నాయన్నారు. తాను ఇప్పటికి కూడా నెల్లూరు మున్సిపల్ పన్నుల ఆదాయం ఎంత పెరిగింది, ఎంత వసూలు చేసారు అనేది కూడా సమీక్షిస్తానన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా 50 శాతం, మున్సిపల్ శాఖ ద్వారా 50 శాతం యంత్రాలు కొనుగోలు చేస్తామన్నారు. రాబోయే కాలంలో మెకనైజేషన్‌కి వెళ్లాల్సి ఉంటుందన్నారు. తాను విదేశాల్లో తిరిగినప్పుడు ముఖ్యంగా ఈ మధ్య బెంగళూరు వెళ్ళినప్పుడు కూడా వాళ్ల సాలిడ్, లిక్విడ్ వేస్ట్, రోడ్లు, వాటర్, వీధి దీపాలు ఏ విధంగా ఆపరేట్ చేస్తున్నారో పరిశీలించానన్నారు. అక్కడ ఉన్న ఉత్తమ విధానాలను మన దగ్గర అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో 85 లక్షల టన్నుల వ్యర్థాలను అక్టోబర్ 2 లోపు తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు.. మున్సిపల్ కమిషనర్లు అందుకు తగ్గట్లు తమ కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలన్నారు. అమృత్, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు పనులకు సంబంధించి టెండర్లను త్వరలోనే పిలుస్తామన్నారు. వేసవి కాలంలో మహిళలు తాగు నీటి కోసం ఇబ్బంది పడకుండా తగిన సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణపై కూడా రెగ్యులర్‌గా పరిశీలించేలా స్పెషల్ ఫోకస్ పెట్టాలని మంత్రి నారాయణ ఆదేశించారు.

### ఏడాది కార్యాచరణ నిర్దేశించుకోవాలి

పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే సంవత్సర కాలంలో ఏం చేయబోతున్నామో కార్యాచరణ నిర్దేశించుకుకోవాలన్నారు. ప్రస్తుతం నగరాల్లో 1.5 కోట్ల జనాభా ఉందని ఇది రాబోయే కాలంలో 2.5 కోట్లకు పెరుగుతుందని దాని ప్రకారం వసతులను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాపర్టీ టాక్స్ ఏడాదిలో 49 శాతానికి పెంచిన సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. దీన్ని 80 శాతం వరకు పెంచేలా కృషి చేయాలన్నారు. గతంలో సక్రమంగా నిధులను ఖర్చు చేయకపోవటం వల్ల ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధులు విడుదల కాలేదన్నారు.. దేశంలో ఉత్తమ విధానాలు ఎక్కడ ఉన్నా వాటిని రాష్ట్రంలో అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలన్నారు..

### స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ధ్యేయం

పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో సీఎఫ్ఎంఎస్ కంట్రోల్ లేకుండా మన పరిధిలో వచ్చే రాబడిని మనమే ఖర్చు చేసుకునేలా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి మన మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్, రోడ్లు, పార్కులు, స్ట్రీట్ లైట్స్. ఇలా ప్రాధాన్యతల ప్రకారం మున్సిపల్ నిధులు ఖర్చు చేసేలా ప్రణాళికా బద్ధంగా చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు ఒక డ్రైవ్ చేపట్టి రూ. 500 కోట్లు అదనపు ఆదాయం వచ్చేలా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర లక్ష్య సాధన ధ్యేయంగా పనిచేయాలన్నారు.

వర్క్ షాపులో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్, మెప్మా ఎండీ తేజ్ భరత్, టిడ్కో ఎండీ సునిల్ కుమార్ రెడ్డి, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ ఎంకేవీ శ్రీనివాసులు, పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సీ మరియన్న, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ నుంచే రాష్ట్రానికి భద్రత కావాలి

## వైసీపీ డ్రామాలు ప్రజలు నమ్మరు - బొత్స విమర్శలకు మంత్రి నిమ్మల స్ట్రాంగ్ కౌంటర్



అమరావతి (చైతన్యరథం): భద్రత కావలసింది జగన్‌కు కాదు.. జగన్ నుండి రాష్ట్రానికి, ప్రజలకు భద్రత కావాలని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. జగన్ భద్రతపై వైసీపీ నాయకుడు బొత్స సత్యనారాయణ చేసిన విమర్శలను మంత్రి నిమ్మల గట్టిగా తిప్పికొట్టారు. నేర స్వభావం ఉన్న వ్యక్తి రాజకీయాల్లో ఉంటే భద్రత ఎవరికి కావాలో బొత్సకు తెలియదా అని ప్రశ్నించారు. ప్రజలంతా జగన్ నుండి మాకు భద్రత కావాలని మొన్నటి ఎన్నికల్లోనే స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. సీఎం చంద్రబాబు సైతం తన పర్యటనల్లోనే పరదాలు వద్దు, ప్రజలను ఇబ్బంది పెట్టేలా పోలీసుల ఆంక్షలు వద్దు అని తన భద్రత కూడా తగ్గించుకున్నారు. జగన్‌కు మాత్రం 1100 మంది పోలీసులతో భద్రత కల్పిస్తే అదికూడా సరిపోదంటున్నాడు. పరామర్శకు వెళ్తున్నారా .. బల ప్రదర్శనకు వెళ్తున్నారా? డబ్బులు పంచిపెట్టి హెలికాప్టర్ దగ్గరకు జనసమీకరణ చేయాల్సిన అవసరం ఏముంది. హెలికాప్టర్ దగ్గరకు అంతమంది వైసీపీ కార్యకర్తలు, నాయకులను తీసుకురావడం, వాళ్ళే జగన్ మీద దాడి చేశారని చెప్పడం దేనికి సంకేతం. హెలికాప్టర్ దగ్గర 250 మంది పోలీసులను భద్రత పెడితే, భద్రత లేదు అంటూ వైసీపీ సోషల్ మీడియాలో ముందే ఏ విధంగా ప్రచారం చేశారు. ఇందులో మతలబు ఏమిటి? గతంలోనూ కోడి కత్తి, గులకరాయి, గొడ్డలి పోటును గుండె పోటుగా మార్చిన డ్రామాలు చూశాం. ఇప్పుడు హెలికాప్టర్ మీద దాడి చేసి ధ్వంసం చేశారని అంటున్నారు. అలా అయితే గంటన్నర వ్యవధిలోనే హెలికాప్టర్ తిరిగి ఎలా వెళ్ళిపోయింది. జగన్ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. గతంలో మీ పాలనలో చంద్రబాబు పర్యటన ఉంటే చాలు.. 30 యాక్ట్, ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టులు అంటూ, ఉదయాన్నే సాక్షి పేపర్ కంటే ముందే మా ఇళ్ల మీదకు వచ్చి అరెస్టులు చేసేవారు. అమరావతి, నందిగామ, ఎర్రగుంట్ల, పుంగనూరులో చంద్రబాబుపై దాడి చేశారు. కుప్పం వెళ్లడానికి కూడా చంద్రబాబును అడ్డుకుంటే, కాలి నడకన వెళ్ళారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. అమరావతి రైతులు పాదయాత్ర చేపడితే అరెస్టులు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మిమ్మల్ని ఎక్కడైనా అడ్డుకున్నామా? మీకు నచ్చిన చోట మీటింగులు పెట్టుకుంటున్నారు, సభలు పెట్టుకుంటున్నారు, మిమ్మల్ని ఎక్కడైనా అరెస్టులు చేశామా? వైసీపీ మాజీ మంత్రి కారుమూరి మాట్లాడుతూ గుంటూరు ఇవతల, అవతల జనాల్ని ఇంట్లో నుండి లాక్కొచ్చి నరుకుతాం అంటున్నారు. అధికారంపోతే హింస, అరాచకం, పెంచి పోషిస్తున్నారు. మీరు ఢిల్లీ వెళ్లి అమిత్ షాను కలవటం కాదు.. ముందు సీబీఐ కేసుల వాయిదాలకు హాజరవ్వాలి. ప్రధాని మోదీ సాయంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టాలని చూస్తుంటే , జగన్ రాష్ట్ర ప్రతిష్ట దిగజార్చుతున్నాడని మంత్రి నిమ్మల మండిపడ్డారు.

చైతన్యరథం

# ముఖ్యమంత్రి రాక కోసం ఎదురుచూస్తున్న అగిరిపల్లి

- నేటి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి

అగిరిపల్లి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు రాకకోసం అగిరిపల్లి ప్రజలు ఎంతో సంతోషంతో ఎదురు చూస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆగిరిపల్లిలో ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను స్థానిక మార్కెట్ యార్డ్‌లో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పీ ధాత్రిరెడ్డితో కలిసి గురువారం పరిశీలించిన అనంతరం పాత్రికేయులతో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈనెల 11వ తేదీ ఉదయం 10. 30 గంటలకు అగిరిపల్లి విచ్చేస్తారని, ముందుగా కులవృత్తుల వారిని వారి పని స్థలంలో కలిసి వారి పరిస్థితులను పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి మేలు చేసే కార్యక్రమాల గురించి తెలియజేస్తారన్నారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటారని, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. తరువాత పార్టీ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నూజివీడు నియోజకవర్గంలో మామిడి రైతుల సమస్యలు, రోడ్లు, రిజర్వాయర్ల నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించడం, లక్ష్మి వ్యాగ్రేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి, తదితర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు.



## బీసీ సంక్షేమానికి రూ.47,450 కోట్లు

సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదని, ప్రస్తుత బడ్జెట్లో బీసీల సంక్షేమానికి 47 వేల 450 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామనని, వడ్డెరలకు క్వారీల కేటాయింపులో 10 శాతం కేటాయింపు, గీత కార్మిక కుటుంబాలకు మద్యం షాపుల కేటాయింపులో 10 శాతం కేటాయించామన్నారు.

అన్ని జిల్లాల్లో బీసీ భవనాలు నిర్మిస్తున్నామన్నారు. కేవలం సంక్షేమమే కాక అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తున్నామని, పేదలకు మంచి భవిష్యత్తు అందించేందుకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగించేలా, యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సమాజంలో 70 నుండి 80 శాతానికి పైగా ఉన్న షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతీ కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు.

## జన్మభూమి స్ఫూర్తితో పీ4 కార్యక్రమం

మన రాష్ట్రానికి చెంది దేశ, విదేశాలల్లో అత్యంత ధనికులుగా ఉన్నత స్థాయిలో ఉన్నవారు.. వారు జన్మించిన గ్రామంలో నిరుపేదల కుటుంబాలను దత్తత తీసుకుని, అభివృద్ధి చేసే దిశగా, వారి జీవితాలకు మార్గదర్శకులుగా చేసే కార్యక్రమమే పీ 4 కార్యక్రమమన్నారు. అత్యున్నత స్థానాల్లో ఉన్న పలువురు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు. వారు దత్తత తీసుకునే కుటుంబంలోని పిల్లలు ఆర్థిక కారణాలతో విద్యను కొనసాగించలేకపోతే, దానిని సజావుగా సాగించేలా సహాయం చేస్తారన్నారు. అంతేకాక వారి కుటుంబంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కూడా సహకరిస్తారన్నారు.

## అర్హులైన ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు

రాష్ట్రంలో అర్హులైన ప్రతీ పేదవాడికి పక్క గృహాన్ని అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. గత ప్రభుత్వం పేదల గృహ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. 2. 50 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్‌కు కేవలం 1.80 లక్షల రూపాయలు మాత్రమే అందించిందన్నారు. కానీ తమ ప్రభుత్వం బీసీలు, ఎస్సీలకు ఇళ్ల నిర్మాణానికి అదనంగా 50 వేల రూపాయలు, ఎస్టీలకు 75 వేల రూపాయలు అందిస్తున్నదని, ఇందుకోసం 3 వేల 500కోట్ల రూపాయలు అదనపు భారాన్ని భరిస్తున్నదన్నారు. అంతేకాక బీసీల రక్షణ చట్టం రూపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు అందించే పారితోషికాన్ని 15 వేల నుండి 25 వేల రూపాయలకు పెంచామని మంత్రి పార్థసారథి చెప్పారు.

# 85 శాతం హామీలపై మాట తప్పి మడమ తిప్పిన జగన్

## పది నెలల్లోనే 50 శాతానికి పైగా హామీలు అమలు చేసిన చంద్రన్న

ఉమ్మడి కర్నూలు జిల్లాలో వైసీపీ నేతల సమావేశంలో జగన్ చెప్పిన అబద్ధాలే తిరి గి చెప్పాడు. తాను 99 శాతం హామీలు అమలు చేసినట్టు చెప్పడం పెద్ద అబద్ధం. తనకు లేని విలువలు, విశ్వసనీయతను తనకు ఉన్నట్లు చెప్పుకోవడం ఎబ్బెట్టుగా ఉంది. తల్లి, చెల్లి జగన్‌కు విలువలు లేవని స్పష్టం చేశారు. తన అవ లక్షణాలను ఎదుటి వారికి అం టగట్టి.. చెప్పిన అబద్ధమే 100 సార్లు చెప్పడం జగన్ నైజం.

### మాట తప్పి మడమ తిప్పిన జగన్

మద్య నిషేధంపై మాట తప్పడమే కాక విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశారు. మెగా డీఎస్సీపై మాట తప్పాడు. సీపీఎస్‌పై మాట తప్పా డు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని హామీ ఇచ్చి మాట తప్పడమే కాక తొమ్మిది సార్లు విద్యు త్ ఛార్జీలు పెంచాడు. పెట్రోల్, డీజిల్ రేట్లు నియంత్రిస్తానని చెప్పి మాట తప్పి పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచాడు. రైతు భరోసాకు రాష్ట్ర నిధుల నుంచి రూ.12,500 ఇస్తానని మాట తప్పి రూ.7,500లకు కోత కోశాడు. ఇద్దరు పిల్లలకు అమ్మఒడి ఇస్తానని చెప్పి ఒక్కరికే కుదించాడు. పోలవరం నిర్వాసితులకు రూ.19000 ఇస్తానని మోసం చేశాడు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై మాట తప్పాడు. 25 లక్షల ఇళ్లను నిర్మిస్తానని చెప్పి మాట తప్పి సెంటు పట్టాలో రూ.7,000 కోట్లకు పైగా కుంభకోణం చేశాడు. ఇలా 85 శాతం హామీలపై మాట తప్పి మడమ తిప్పాడు. 99 శాతం అమలు చేశానని అబద్ధాలు చెబుతున్నాడు. అబద్ధాలు చెప్పడమే కాక విలువలు, విశ్వసనీయత అని మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది.

### సూపర్‌సిక్స్ అమలు చేయడని చెప్పేది అబద్ధమే

జగన్ మొదటి ఏడాదే నవరత్నాలు అన్ని అమలు చేయలేదు. మొదటి ఏడాది జగన్ పింఛన్ రూ.250 పెంచగా..చంద్రబాబు ఒకే దఫా పింఛన్ వేయి పెంచారు. కోటి మందికి ఉచిత గ్యాస్ ఇస్తున్నారు. జూలై నెలలోపు తల్లికి వందనం కింద ఇద్దరు పిల్లలకు రూ.30 వేలు ఇవ్వబోతున్నారు. జగన్ అమ్మఒడికి ఇచ్చింది రూ.13000 మాత్రమే. అన్నదాత సుఖీభవకు రాష్ట్ర నిధుల నుంచి కూటమి ప్రభుత్వం రూ.14000 ఇవ్వబో తోంది. రైతు భరోసాకు జగన్ ఇచ్చింది కేవలం రూ.7,500 మాత్రమే.. పైగా రైతు రుణమాఫీకి ఎగనామం పెట్టారు. చంద్రన్న ఇప్పటికే 2004 అన్న క్యాంటీన్లు పెట్టారు. రోడ్లను బాగు చేశారు. ఇలా ఇప్పటికే చంద్రబాబు ప్రభుత్వం 50 శాతానికి పైగా హామీ లు అమలు చేసింది. సూపర్‌సిక్స్ హామీలన్నీ ఒక్కొక్కటిగా అన్నీ అమలు చేసి తీరుతుంది.

### రెడ్‌బుక్ అంటే మాఫియాలకే భయం

జగన్ పాలనలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం మాఫియాలు చెలరేగిపోయారు. లక్షల కోట్లు దోచుకున్నారు. ప్రశ్నించిన ప్రజలు, మీడియా, ప్రతిపక్షాలు, రైతులు, ఉద్యోగులు, కార్మికులు వేలాదిమందిపై అక్రమ కేసులు పెట్టి జైళ్లల్లో తోశారు. నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నందిగామ, ఎర్రగొం డపాలెం, అమరావతి, అంగళ్లు, కుప్పం పర్యటనలపై దాడులు చేశారు. పోలీసు రక్షణ కల్పించకపోగా అక్రమ కేసులు పెట్టారు. లోకేష్ గారి యువగళం పాదయాత్రపై అడు గడుగునా దాడులు చేయడమే కాక వారిపై 23కు పైగా అక్రమ కేసులు పెట్టారు. అమరావతి మహిళా రైతులను కీచకుల్లా హింసించారు. జగన్ పాలనలో ప్రజలు ధన, మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది. చంద్రబాబు పాలనలో ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారు. స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. మాఫియాలు మాత్రం రెడ్‌బుక్ అంటూ కలవరిస్తున్నారు.

### రామగిరి ఎస్సై వీడియో కాల్ అనేది అబద్ధం

తనకు వీడియో కాల్ చేయలేదని పరిటాల సునీతమ్మ కాణిపాకంలో ప్రమాణం చేస్తానని సవాల్ చేసింది. ఆమె సవాల్‌ను స్వీకరించి జగన్ బైబిల్‌పై ఎందుకు ప్రమాణం చేయడం లేదు?

### పరిషత్ ఎన్నికలపై గప్పాలు

50కి గాను 39 స్థానాల్లో గెలిచామని జగన్ జబ్బలు చరుచుకుంటున్నారు. ఆయన కు ఆయనే చప్పట్లు కొట్టుకుంటున్నాడు. పరిషత్తులో వైకాపాకు ఉన్న 50 స్థానాల్లో ఉప ఎన్నికల్లో 39 స్థానాలకు తగ్గిపోవడం కోత పడడం కాదా? ఆ స్థానాలు టీడీపీవి కాదు.

ఆనాడు ఎన్నికల్లో ప్రతిపక్షాలు నామినేషన్లు వేయనీయకుండా దౌర్జన్యం చేసి అక్రమంగా వైకాపా ఖాతాలో వేసుకున్నవే. ఉన్న 50లో 11 స్థానాలు కోల్పోయి కూడా అదేదో గొప్ప అంటూ జగన్ గప్పాలు కొట్టుకోవడం ఎవరిని మోసం చేయడానికి? ఇదంతా వైసీపీ కార్యకర్తలకు గాలికొట్టి దిగజారిపోతున్న ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి ఆడే డ్రామా అని అందరికీ తెలుసు. పగిలిపోయిన టైర్‌కు ఎంత గాలి కొట్టినా నిలవదు.

కొరివితో తిరిగి తలగోక్కొనేంత అమాయకులు కాదు తెలుగువారు. ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు 67% ఓట్లతో ఘన విజయం సాధించిన సంగతి ప్రజలకు తెలుసు.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# పెట్టుబడులు రాకుండా జగన్‌రెడ్డి కుట్రలు

- వ్యవస్థలను భయపెట్టేలా వ్యవహరిస్తున్నారు
- ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు
- గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



అనంతపురం (చైతన్యరథం): ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన జగన్‌రెడ్డి ఇప్పుడు శవ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. అనంతపురం జిల్లా టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. రాప్తాడులో చిన్న ఘటనను ఉద్దేశ పూర్వకంగా రాజకీయం చేస్తున్నారు.. పోలీసుల గుడ్డలు విప్పి కొడతామని పోలీసు వ్యవస్థను అవమానిస్తూ వ్యవస్థలను భయపెట్టేలా, ఏపీకి పెట్టుబడులు రాకుండా చేసేందుకు కుట్రలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. గుంటూరుకు చెందిన మాజీ మంత్రి తలలు లేకుండా చేస్తామని బీరాలు పలుకుతున్నాడు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి టీడీపీ నేతలు సంయమనం పాటిస్తున్నారనే విషయాన్ని జగన్‌రెడ్డి, ఆయన దొంగల ముఠా గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ప్రజాస్వామ్యబద్ధంగా పాలన చేస్తున్న తమకు మీలా అరాచకాలకు పాల్పడటం తెలియదన్నారు. అభివృద్ధిలో దేశానికి ఆద ర్శంగా ఏపీని మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు.

**జగన్‌రెడ్డి బినామీల ఆక్రమణలో భూములు**

జగన్‌రెడ్డి బినామీల ఆక్రమణలో ఉన్న భూములు తిరిగి ఇప్పించాలని గ్రీవెన్స్‌లో పలువురు ఫిర్యాదు చేశారు. ఆ సమస్యలను పరిష్కరించాలని మంత్రి రెవెన్యూ అధి కారులను ఆదేశించారు. అలానే పలువురు తాగునీరు, ఇంటి పట్టాలు, ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించాలని కోరగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం టీడీపీకి కంచుకోట. జగన్ పాలనలో వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి చంద్రబాబు పాలన ఆక్సిజన్ అందిస్తున్నారు.

అనంతపురం జిల్లాను సస్య శ్యామలం చేసేలా హంద్రీ నీవా, కియా, హార్టికల్చర్ అభివృద్ధి చేశాం.. సోలార్, విండ్ ఏర్పాటు ద్వారా జిల్లా స్వరూపం మార్చేలా చర్యలు చేపట్టామని తెలిపారు. జగన్ పాలనలో సింగిల్ డిజిట్ ఉన్న ఆర్థిక అభివృద్ధిని 12 శాతానికి పెంచాం. 2047 నాటికి 15 శాతానికి పెంచేలా టార్గెట్ నిర్దేశించుకుని పాలన సాగిస్తున్నాం. ఏపీని ప్రపంచానికి ఆదర్శవంతంగా మార్చేలా పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రతి నియోజకవర్గంలో పేద కుటుంబాలను గుర్తించి, ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉద్యోగ పరంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నాం. సంక్షేమం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. పోలవరం బనకచర్ల ప్రాజెక్టుని పూర్తి చేసి సీమ ముఖచిత్రాన్ని మార్చేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.

# అదనపుకట్నం వేధింపులకు యువతి బలి

## హెూంమంత్రి అనిత ఆగ్రహం - నెల్లూరు అడిషనల్ ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన హెూంమంత్రి



అమరావతి (చైతన్యరథం): శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో అదనపు కట్నం వేధింపులతో సుగుణమ్మ అనే వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందడంపై హెూంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విడవలూరు మండలం ఊటుకూరులో జరిగిన ఘటన గురించి ఆ జిల్లా అడిషనల్ ఎస్పీ సౌజన్యతో గురువారం ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబసభ్యుల ఆరోపణల నేపథ్యంలో ఇప్పటికే భర్త హరికృష్ణ, అతని తల్లిదండ్రులను అదుపులో తీసుకున్నట్లు హెూంమంత్రికి అడిషనల్ ఎస్పీ వివరించారు. నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు ఈ ఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కళ్లాపి చల్లే పౌడర్‌ని కలుపుకుని తాగి ఆసుపత్రికి తరలించేలోగా యువతి మృతి చెందినట్లు డీఎస్పీ శ్రీనివాస్ వెల్లడించారు. ఘటనకు సంబంధించి సమగ్ర విచారణ జరపాలని హెూంమంత్రి ఆదేశించారు.

**విశాఖ ఘటనపై..**

అదే విధంగా విశాఖలో ఓ యువతి తల్లిపై యువకుడు కత్తితో దాడిచేసిన ఘటనపై హెూంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. గాజువాకకు చెందిన యువకుడు ప్రేమ పేరుతో అక్కయ్యపాలానికి చెందిన బాలికను వేధించడమే కాకుండా ఆమె తల్లిపై గురువారం కత్తితో దాడి చేసి ఘాతుకానికి పాల్పడడం పట్ల హెూంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చికి ఫోన్ చేసి సంఘటన గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు. ప్రేమించుకుంటున్న యువతీ,యువకులు ఇద్దరూ మైనర్లని హెూంమంత్రికి కమిషనర్ వివరించారు. పూర్తి విచారణ చేసి యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెూంమంత్రి ఆదేశించారు.

**నెల్లూరు ఎస్పీ ఆరోగ్యంపై ఆరా**

నెల్లూరు ఎస్పీ కృష్ణకాంత్ అస్వస్థతకు గురయ్యారన్న సమాచారం అందుకున్న హెూంమంత్రి అనిత వెంటనే స్పందించారు. కృష్ణకాంత్ సతీమణి ద్వారా ఎస్పీ ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. కళ్లు తిరగాయని, ప్రస్తుతం క్షేమంగానే ఉన్నట్లు ఎస్పీ దంపతులిద్దరూ హెూంమంత్రికి ఫోన్‌లో వివరించారు. ఎస్పీ కృష్ణకాంత్ క్షేమంగా ఇంటికి చేరాలని ప్రార్థిస్తున్నట్లు హెూంమంత్రి పేర్కొన్నారు. పెరుగుతున్న ఎండలు, నిత్యం తీరికలేని పని విధానం నేపథ్యంలో డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశమున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తతో ఉండాలని హెూంమంత్రి తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎస్పీ క్షేమంగా ఉన్నారని ఎలాంటి ఆందోళన అవసరం లేదని వైద్యులు వెల్లడించారు.

# పేదల ప్రాణాలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

## - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



కొండపి (చైతన్యరథం): సీఎంఆర్‌ఎఫ్‌తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం నాడు తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఖబడ్దార్ గోరంట్ల మాధవ్

## నోరు అదుపులో ఉంచుకొని మాట్లాడు - టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ హెచ్చరిక



అమరావతి (చైతన్యరథం): మంత్రి లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నోరు అదుపులో ఉంచుకొని మాట్లాడాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్ హెచ్చరించారు. గోరంట్ల మాధవ్ వ్యాఖ్యల్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా పరిగణిస్తూ, ఖండిస్తోందన్నారు. తక్షణమే గోరంట్ల మాధవ్ తన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలి. లెంపలేసుకొని 6 కోట్ల ఆంధ్రప్రజలకు క్షమాపణ చెప్పాలి. లేకుంటే జరిగే పరిణామాలకు వైసీపీ బాధ్యత వహించాల్సివస్తుందని హెచ్చరిస్తున్నాం. లోకేష్ మొనగాడు. జగన్‌కు, గోరంట్ల మాధవ్‌కు కలలో కూడ లోకేషే కనిపిస్తున్నట్లుగా ఉంది. అందుకే లోకేష్ అంటే వీరికి ఇంత భయం. రెడ్ బుక్ జపం చేసి చేసి మీ రక్తం చల్లబడిపోయింది. వెన్నులో వణుకు పుడుతోంది. లోకేష్ పేరు వింటే భయంతో వణుకుతున్నారు. ప్రతిపక్ష హెూదా కావాలని, అసెంబ్లీలో మైక్ కావాలని, జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ కావాలని పిచ్చి పిచ్చి కోరికలు కోరారు. మీకు పైత్యం ప్రకోపించింది. అన్నం తినే మనుషులకు చెప్పగలం గానీ, మీలాంటివారికి చెప్పినా ఉపయోగంలేదు. జగన్‌కు బంధుత్వాల గురించి తెలియదు. పోలీసు అధికారిగా పనిచేశానని, మాజీ ఎంపీనని గోరంట్ల మాధవ్ మరచిపోయినట్లున్నాడు. చిత్తకార్తి కుక్కలాగ జిమ్ముకెళ్లి జిప్పు తీసి జుగుప్సాకరంగా ప్రవర్తించావు. మహిళా లోకాన్ని అవమానించావు. సభ్య సమాజం తల దించుకునేలా ప్రవర్తించిన నీకు లోకేష్ గురించి మాట్లాడే అర్హత లేదు. లోకేష్ స్వచ్ఛమైన భారతీయుడు. తెలుగు బిడ్డ. సంస్కృతీ, సాంప్రదాయాలకు మారుపేరు. స్త్రీలను గౌరవించే వ్యక్తి. రేపటి పౌరులకు మార్గదర్శకుడు. రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రానికి దిశా నిర్దేశం చేయగల సమర్థుడు. ఉన్నత విద్యాశాఖామాత్యులుగా ఉండి విద్యా శాఖను అంతో ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు. జగన్ కు, వైసీపీ పాలిట లోకేష్ కాలయముడు. ఖబడ్దార్ మాధవ్.. నోటికొచ్చినట్లు మాట్లాడితే నాలుక తెగ్గోస్తాం, పళ్లు పీకేస్తామని ఆనందసాగర్ హెచ్చరించారు.

# ఫెన్సింగ్ క్రీడాకారిణికి శాప్‌చైర్మన్ అభినందన



విజయవాడ (చైతన్యరథం): అంతర్జాతీయస్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో సైతం అత్యుత్త మంగా రాణించి రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా పెంచాలని భీమవరానికి చెందిన ఫెన్సింగ్ క్రీడాకారిణి మంతెన ధృతి సమీక్షను శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు సూచించారు. విజయవాడ శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్‌ను గురువారం ఫెన్సింగ్ క్రీడాకారిణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఒరిస్సా రాష్ట్రం కటక్‌లోని జేఎన్ ఇండోర్ స్టేడియంలో మార్చి 27 నుంచి 30 వరకు జరిగిన 26వ జాతీయ సబ్ జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఫాయిల్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు మంతెన ధృతి సమీక్ష వివరించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ అభినందిస్తూ ప్రభుత్వం పరంగా శాప్ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, భవిష్యత్తులో అంత ర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఏపీ సత్తా చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ కోచ్ కృష్ణమోహన్, భీమవరం ఫెన్సింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా నూతన మద్యం విధానం



- రాష్ట్రంలో 30 శాతంపైనే పెరిగిన మద్యం అమ్మకాలు
- సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యానికి అడ్డుకట్ట
- గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర
- పాలసముద్రంలో నూతన ఐఎంఎఫ్ఎల్ గోడౌన్ ప్రారంభం

పాలసముద్రం (చైతన్యరథం): నూతన మద్య విధానం ద్వారా నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం పెనుగొండ డివిజన్ పరిధిలోని గోరంట్ల మండలంలో పాలసముద్రంలో నూతనంగా రూ. 1.25 కోట్లతో నిర్మించిన ఐఎంఎఫ్ఎల్ డిపో గోడౌన్ రెండును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 29 మద్యం డిపోలు ఉన్నాయని, నేడు రూ. 1.25 కోట్లతో సాంకేతికతను జోడించి అత్యంత ఆధునికంగా నిర్మించిన ఐఎంఎఫ్ఎల్ డిపో 30వ గోడౌన్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా 3500 మద్యం దుకాణాల కేటాయింపు చేపట్టామని, గోదాము నుంచి వెళ్లే ప్రతి స్టాకు వాహనాన్ని ట్రాక్ చేస్తున్నామన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యాన్ని అరికట్టడం ద్వారా రాష్ట్రంలో 30 నుంచి 40 శాతం అమ్మకాలు పెరిగాయన్నారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను అమలు చేస్తు న్నామన్నారు.

కూటమి అధికారంలోకి రాగానే ఎక్సైజ్ వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేసిన ట్లు చెప్పారు. జగన్ పాలనలో కల్తీ బ్రాండ్లతో ప్రజల ప్రాణాలు తీస్తే ప్రస్తుతం నాణ్యమైన బ్రాండ్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. జగన్ పాలనలో 99 వేల కోట్ల క్యాష్ అండ్ క్యారీ విధానంలో అమ్మకాలు చేసి అక్రమాలకు పాల్పడ్డారు. కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్ అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. కియాతో ఉమ్మడి అనంతపురం జిల్లా రూపురేఖలను చంద్రబాబు మార్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లా హార్టికల్చర్‌లో మంచి ఫలితాలు సాధిస్తుందని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగా లలో శ్రీ సత్యసాయి జిల్లా తలసరి ఆదాయంలో కోస్తా జిల్లాలతో పోటీ పడుతుందని ప్రశంసించారు. బీసీ సంక్షేమ మంత్రి సవిత మాట్లాడుతూ నూతన గోడౌన్ ద్వారా శ్రీ సత్యసాయి జిల్లాలో అన్ని నియోజక వర్గాల మద్యం షాపులకు మద్యం సరఫరా జరు గుతుందని తెలిపారు. ఏ ప్రభుత్వంలో లేని విధంగా బీసీ సంక్షేమానికి రూ. 48 వేల కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి, పల్లె రఘునాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ అనసూయదేవి, ఎక్సైజ్ డీసీ నాగ మద్దయ్య, ఆర్డీవో సువర్ణ, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్‌కుమార్ మీనా, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిశాంత్‌కుమార్, రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ, జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సొంత కార్యకర్తపై కఠిన చర్యలు

**- సోషల్ మీడియా దుర్వినియోగానికి టీడీపీ హెచ్చరిక**

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం తమ ఐ టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై తీవ్రంగా స్పందించింది. వైఎస్ భారతిపై ఆయన చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన అధిష్ఠానం, కిరణ్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారిని ఎంతటివారైనా ఉపేక్షించబోమని టీడీపీ తేల్చి చెప్పింది. పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరించిన కిరణ్‌పై కేవలం సస్పెన్షన్ మాత్రమే కాకుండా, ఆయనపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని గుంటూరు పోలీసులను ఆదేశించింది. ఈ మేరకు పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనపై టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాను గౌరవప్రదమైన రీతిలో ఉపయోగించాలనే పార్టీ సందేశాన్ని ఈ చర్య బలంగా చాటుతోందని వారు అభిప్రాయపడుతున్నారు.

## వైసీపీ ద్వంద్వ ప్రమాణాలు

ఇక్కడ గమనార్హం ఏమిటంటే, గతంలో వైసీపీ శాసనసభ్యులు సభలో చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులైన మహిళలను అవమానకరంగా మాట్లాడినప్పుడు, సభలోనే ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఖండించకపోగా వెకిలి నవ్వులు నవ్వి ప్రోత్సహించారు. అంతేకాకుండా, సజ్జల రామకృష్ణారెడ్డి కొడుకు ఆధ్వర్యంలో వైసీపీ సోషల్ మీడియా నిత్యం అసభ్యకరమైన పోస్టులతో రెచ్చిపోయింది. పోసాని కృష్ణ మురళి, శ్రీరెడ్డి వంటి వారితో సైతం దిగజారుడు వ్యాఖ్యలు చేయించారు. వైఎస్ భారతి వ్యక్తిగత సహాయకుడు వర్రా రవీంద్ర రెడ్డి సైతం జగన్ సొంత కుటుంబ సభ్యులను, తల్లిని కూడా విడిచిపెట్టకుండా దారుణమైన పోస్టులు పెట్టారు. స్వయంగా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, విజయసాయి రెడ్డి వంటి వారు వైఎస్ షర్మిల గురించి నీచంగా మాట్లాడారు.

ఇలాంటి పరిస్థితుల్లో, చేబ్రోలు కిరణ్ ఇప్పటికే తన వ్యాఖ్యలకు క్షమాపణ చెబుతూ వీడియో విడుదల చేసినప్పటికీ, టీడీపీ తీసుకున్న ఈ అరెస్టు నిర్ణయం కేవలం టీడీపీ కార్యకర్తలకే కాకుండా, అన్ని రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా వైసీపీ బూతు మీడియాకు ఒక స్పష్టమైన హెచ్చరికను పంపుతోంది. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో ఈ చర్య ద్వారా టీడీపీ గట్టిగా చాటి చెప్పింది.

తప్పు చేస్తే చర్యలు తీసుకునే దమ్మున్నది టీడీపీకి మాత్రమే. కార్యకర్త తప్పు చేసినా వదిలిపెట్టలేదు. అదే వైసీపీలో ఎంత మంది తప్పులు చేసినా, చేస్తున్నా కనీసం మందలించే దిక్కు కూడా లేదు. వైసీపీ హయాంలో మహిళలను గంట, అరగంట వస్తావా అనే వాళ్లకి మంత్రి పదవులు ఇచ్చారు. మొత్తం విప్పి చూపించినోళ్లని వెంట తిప్పుకున్నారు. చెల్లిని రాజకీయంగా ఎదుర్కోలేక తల్లిని, చెల్లిని కూడా సంస్కార హీనంగా మాట్లాడారు. మాట్లాడించారు. ఇక వైసీపీ పేటియం బ్యాచ్, సోషల్ మీడియా నీచుల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. టీడీపీ ఆడపడుచుల మీద వారి పోస్టులు చూస్తే ఛీ కొట్టాలనిపిస్తుంది.

# పెట్టుబడులతో రండి..భరోసా కల్పిస్తాం

- జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో భేటీలో మంత్రి దుర్గేష్
- రెండు రోజుల ముంబయి పర్యటనలో 45 ప్రఖ్యాత సంస్థలతో చర్చలు
- ఏపీలో పెట్టుబడులు పెట్టాలని పిలుపు
- ఆతిథ్య రంగంలో పెట్టుబడులకు పలు సంస్థల ఆసక్తి



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పర్యాటక విధానం 2024-29తో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని ఇన్వెస్టర్లతో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పెట్టుబడుల వేటలో ముంబయి వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట బృందం తొలిరోజు బుధవారం 30 కంపెనీలతో భేటీ అయ్యారు. రెండో రోజు గురువారం ఆతిథ్య రంగంలో పలువురు జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులతో భేటీ అయ్యారు. ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్ హోటల్లో ఈ నెల 8 నుంచి జరుగుతున్న దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో చివరి రోజు గురువారం మంత్రి దుర్గేష్ బృందం పాల్గొని 15 జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత హోటల్స్ గ్రూప్స్, ట్రావెల్స్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రధానంగా ఆస్కాట్, అకార్ హోటల్స్, వెల్ నెస్ రిసార్ట్స్‌లో పేరొందిన బెల్జియం కంపెనీ కొర్నెండాంక్, గ్రీన్ పార్క్ హోటల్స్, ఫెర్న్ హోటల్స్, యూఎస్ఏకి చెందిన వైల్డ్ ఫ్లవర్ హోటల్స్, బ్రిగేడ్ హోటల్స్, వెల్‌నెస్ బ్రాండ్ అయిన ఎలెనా తదితర, హోటల్ గ్రూప్స్ ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ నేపథ్యంలో సింగపూర్‌కు చెందిన ఆస్కాట్ గ్రూప్ ప్రతినిధులు తమ సిటాడైన్స్ హోటళ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టైర్ 2,3 నగరాల్లో నెలకొల్పేందుకు ఆసక్తిని కనబరిచారు. అకార్ హోటల్స్ ప్రతినిధులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాల్లో ఐబిస్ బ్రాండెడ్ హోటళ్లను ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. బ్రిగేడ్ హోటల్స్ యాజమాన్యం విశాఖపట్నం, తిరుపతి, హార్స్ లీ హిల్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తం చేసింది.

### 45 సంస్థలతో సమావేశం

మొత్తంగా రెండు రోజుల ముంబయి పర్యటనలో మంత్రి కందుల దుర్గేష్ బృందం దాదాపు 45 ప్రఖ్యాత సంస్థలతో సమావేశమైంది. ఈ సందర్భంగా పీపీపీ విధానంలో పర్యాటకాభివృద్ధి చేయాలని సంకల్పించామని, ఈ క్రమంలో రాష్ట్ర పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. పెట్టుబడిదారులకు మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రముఖ గమ్యస్థానాలు, పెట్టుబడుల కోసం ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్న ప్రదేశాలు, అందుబాటులో ఉన్న కనెక్టివిటీ, ప్రోత్సాహకాలు, సింగిల్ విండో క్లియరెన్స్, రాష్ట్ర పర్యాటక ప్రత్యేకతలు, తదితర అంశాలను స్పష్టంగా వివరించారు.

వైజాగ్, తిరుపతి, శ్రీశైలం, పిచ్చుకలంక, అరకు, అమరావతి, కొత్తగా అభివృద్ధి చేయనున్న పర్యాటక ప్రాంతాల్లో హోటల్స్, రిసార్ట్స్ నెలకొల్పాలని కోరారు. విశాఖపట్నం, తిరుపతిలో పర్యాటక ప్రాజెక్టులకు అవసరమైన భూమిని గుర్తించామన్నారు. గోల్ఫ్ రిసార్ట్‌ల కోసం బెంగళూరు- అనంతపురం జాతీయ రహదారి సమీపంలో భూమి అందుబాటులో ఉందన్నారు. ఇన్వెస్టర్లు సైట్ సందర్శన చేసేందుకు గూగుల్‌లో సంబంధిత సమాచారం పొందుపరచడమే గాక, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం ఉండేలా ఎస్టేట్ బృందాన్ని నియమించామని వెల్లడించారు.

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో విశాఖపట్నంలో 117 గదుల హోటల్ నిర్మాణం కోసం మైనర్ హోటల్స్, సన్‌రే రిసార్ట్‌ల మధ్య కీలక అవగాహన ఒప్పందం జరిగింది. దీనిపై ఇరు సంస్థలు సంతకాలు చేసుకున్నాయి. ఈ సంస్థలు రాష్ట్రంలో పర్యావరణ అనుకూల లగ్జరీ రిసార్ట్స్ ఏర్పాటు చేయనున్నాయి.

తొలిరోజు మారియట్, ఐహెచ్‌జీ, ఐహెచ్‌సీఎల్, అకార్, చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్, హామా, బీఎన్‌కే గ్రూప్, వెంటివ్ హాస్పిటాలిటీ, పార్క్ హోటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్లాక్‌స్టోన్, హిల్టన్, సుబా హోటల్స్, ది బీచ్ ఎహెచ్‌ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్‌టీ హోటల్స్, రాయల్ ఆర్కిడ్, తదితర జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయిన బృందం రెండో రోజు మరింత ఉత్సాహంతో ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమల ప్రతినిధులు, హోటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు, దక్షిణాసియాకు చెందిన ఇతర నిపుణులను కలిసి కీలక అంశాలపై చర్చించారు.

చైతన్యరథం

# నర్సింగ్ విద్య ప్రక్షాళనకు కీలక నిర్ణయాలు

## స్పష్టం చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

- ఇక కామన్ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు
- ఈ విద్యా సంవత్సరం నుంచే శ్రీకారం
- దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలో అమలు
- నవంబరులో కాకుండా జూలైలోనే ప్రవేశాలు
- నర్సింగ్ విద్య నాణ్యతపై అలసత్వాన్ని సహించం
- నర్సింగ్ కాలేజీల ప్రతినిధులతో సుదీర్ఘ చర్చలు



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు, నిర్వహణ, విద్యలో నాణ్యత తదితర అంశాల్లో ప్రక్షాళనపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం నర్సింగ్ విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. నర్సింగ్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో గురు వారం మూడు గంటలకు పైగా పలు అంశాలపై ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయంలో చర్చించారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యను మెరుగుపర్చేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు సమస్యలకు పరిష్కారా లు కనుగొన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ కారణాల వల్ల ప్రతి ఏడాదీ నవంబరులో జరుగుతున్న ప్రవేశాలకు చరమగీతం పాడి జూలై నాటికి ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయాలని సమా వేశంలో నిర్ణయించారు. నర్సింగ్ కాలేజీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈ నిర్ణయం పరిష్కరిస్తుందంటూ అసోసియేషన్ స్వాగతించింది.

2025-26 విద్యా సం వత్సరంలో నర్సింగ్ కామన్ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ పరీక్షను ప్రతి ఏడాదీ జూన్ రెండో వారంలో నిర్వహించాలని మంత్రి ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ప్రవేశాలకు సంబంధించిన ప్రక్రియను ఏప్రిల్‌లో మొదలు పెట్టి జూలై నాటికి పూర్తి చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో బీఎస్సీ (నర్సింగ్) కోర్సులను అందించే కాలేజీల్లో ప్రతి ఏటా దాదాపు 13,000 ప్రవే శాలు జరుగుతాయి. నర్సింగ్ ప్రవేశాలకు కామన్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్‌లో జరగనుంది. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్, రాష్ట్రాల స్థాయిలో జరిగే ఎంసెట్ వంటి పోటీ పరీక్షల ద్వారా నర్సింగ్ విద్యలో ప్రవేశాలు చేస్తున్నారు. పలు రాష్ట్రాల్లో ఇంటర్ మార్కుల ఆధారంగా ప్రవేశాలు జరుగుతున్నా అది నర్సింగ్ విద్య చదివే వారి ప్రయోజనాలకు అవరోధంగా మారుతుందని మంత్రి వివరిం చారు. బైపీసీ గ్రూపుతో ఇంటర్‌లో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు ఆన్‌లైన్‌లో నిర్వహించే కామన్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. జీఎన్ఎం నర్సింగ్ కోర్సుల్లో కూడా ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్లు చేపట్టేందుకు చట్టబద్ధమైన బోర్డ్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్‌ను ఏర్పాటు చేయాలన్న సూచనను మంత్రి అంగీకరించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. మూడేళ్ల వ్యవధితో కూడిన జీఎన్ఎం నర్సింగ్ కోర్సులకు వార్షిక బోధనా రుసుం రూ.15,000, నాలుగేళ్ల పాటు సాగే బీఎస్సీ(నర్సింగ్) కోర్సులకు రూ.19,000 గా మాత్రమే నిర్ధారించడం వల్ల నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బోధనా రుసుంను నిర్ధారించడానికి అనుసరిస్తున్న విధివిధానాలను క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవిక దృక్పథంతో ఈ విషయాన్ని పునఃసమీక్షించాలని మంత్రి ఆదేశించారు. నర్సింగ్ కాలేజీల ఏర్పాటు, వాటి నిర్వహణకు సంబంధించి ఇప్పటివరకు ఆయా ప్రభుత్వాలు 52 జీఓలను విడుదల చేశాయని, దాని ఫలితంగా పరస్పర వైరుధ్యాలతో కూడిన పలు జీఓల వల్ల గందరగోళం నెలకొందని, వీటన్నింటినీ పరిశీలించి సులభతర దిశానిర్దేశం చేసే ఒక సమగ్ర జీవోను రూపొందించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ విషయాన్ని పరిశీలించిన మంత్రి మూడు నెలల్లో జూలై మాసంలో సమగ్ర జీవోను రూ పొందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

### యాజమాన్యాలు వైఖరి మార్చుకోవాలి

నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు, వాటి నిర్వహణలపై పలు ఫిర్యాదులొచ్చిన నేప థ్యంలో ఆయా విద్యాసంస్థల పత్రాల పరిశీలనలో వెల్లడైన అంశాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసే నిరభ్యంతర సర్టిఫికెట్, కాలేజీలు నిర్వహించే ట్రస్టు/ సొసైటీల ఏర్పాటుకు సంబంధించిన పత్రాలు, స్వంత భవ నాల లభ్యత, నియమాల మేరకు పేరెంట్ ఆసుపత్రుల లభ్యత వంటి అంశాలకు సం బంధించిన పత్రాలను ఆయా సంస్థలు సమర్పించని వైనాన్ని మంత్రి అసోసియేషన్ ప్రతి నిధులకు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీకి అవకాశం లేదని, ఈ విషయాల్లో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. నిర్ధారించిన ఫీజుల కంటే ఎక్కు వగా వసూలు చేయడం, పలు రకాలైన ఒత్తిళ్ల ద్వారా విద్యార్థుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని కాలేజీ యాజమాన్యాలపై ఫిర్యాదు లొస్తున్నాయని, ఈ వైఖరిని మార్చుకోవా లని హెచ్చరించారు. విద్యా సంవత్సరాన్ని నవంబరుకు బదులుగా జూలైలోనే ప్రారంభిం చడానికి అంగీకారం కుదిరినందున ఇటీవల జరిగిన పత్రాల పరిశీలనలో పలు అంశా లకు సంబంధించి వెల్లడైన లోపాలను ఆయా సంస్థలు వచ్చే విద్యా సంవత్సరం ప్రారం భానికి ముందే సవరించుకోవాలని, లేకుంటే ప్రవేశాలకు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. 20 ఏళ్ల తర్వాత నర్సింగ్ కాలేజీల యాజమాన్యాలతో పలు విషయాలపై చర్చించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సమస్యలకు పరిష్కారాలు చూపినం దుకు నర్సింగ్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు ఆయనకు ధన్యవాదాలు తెలిపా రు. కూటమి ప్రభుత్వం ఆశయాల మేరకు నాణ్యమైన నర్సింగ్ విద్యను అందిం చేందుకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమా వేశంలో హైపవర్ కమిటీ నూతన అధ్యక్షులు, మాజీ హైకోర్టు జడ్జి యు.దుర్గాప్రసా దరావు, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి, డీఎంఈ నర్సింహం, రిజిస్ట్రార్ రాధికారెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సెక్రటరీ సుశీల, హెచ్‌పీసీ కార్యదర్శి వేణికళ, డీఎంఈ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల భూ కబ్జా యత్నం

## ఆన్‌లైన్ కాకుండా అడ్డుకుంటున్నారు - ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు - అర్జీలు స్వీకరించిన మంత్రి టీజీ భరత్

మంగళగిరి (చైతన్యరథం): భూ సమస్యలతో పాటు వివిధ సమస్యలపై గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు వినతులు వచ్చాయి. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు వినతులు స్వీకరించారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరిం చాలని సూచించారు.

అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నగిరిపాడు గ్రామంలో 1980లో ప్రభుత్వం తమకు భూమి మంజూరు చేసిందని.. తన తండ్రి ఆ భూమిలో వ్యవసాయం చేస్తూ కాలం చేయగా వైసీపీ నాయకులు దాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని బాధితుడు ఫిర్యాదు చేశాడు. తమ పేరుపై ఆన్‌లైన్ కాకుండా అడ్డుకుంటున్నారని వివరించాడు.



లాలాపేట చిన్నబజారు ఏరియాలో ఉన్న తన స్థలాన్ని అందులో ఉన్న రేకుల షెడ్ ను గుడివాడ వెంకట అప్పాజీరావు, అతని గూండాలు ఆక్రమించి తనను చంపుతామని బెదిరిస్తున్నారని గుంటూరుకు చెందిన మహమ్మద్ సుభాని ఫిర్యాదు చేశారు. దయచేసి తనకు న్యాయం చేయాలని విన్నవించాడు.

శ్రీకాకుళం కలెక్టరేట్ ఆఫీసులో భవన నిర్మాణ పనులు చేయించుకుని జేపీఆర్ కనస్ట్రక్షన్ కంపెనీ వారు తమకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారని శ్రీకా కుళం జిల్లా ఎచ్చెర్ల మండలం దారపువానిపేట గ్రామానికి చెందిన డి.సన్యాసిరావు ఫిర్యాదు చేశాడు. తనకు రావాల్సిన బకాయిలు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నాడు.

గత టీడీపీ ప్రభుత్వంలో తాము గ్రామంలో సీసీ రోడ్ల పనులు చేయగా దానికి సంబంధించిన బిల్లులు రూ.50 లక్షలు ఇప్పటికి రాలేదని ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం పెద్దబొమ్మలాపురం గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి వెంకటేష్‌రెడ్డి తెలిపాడు. బయట వడ్డీలకు తెచ్చి పనులు చేశామని.. రావాల్సిన బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని కోరాడు.

గత ప్రభుత్వంలో తమ గ్రామంలో జరిగిన రీ సర్వే తప్పుల తడకగా ఉండటం వల్ల డ్రిప్ పరికరాల కోసం ఆన్‌లైన్‌లో నమోదుకు ఆటంకం కలుగుతుందని అనంత పురం జిల్లా కంబదూరు మండలం వై.సీ పల్లి గ్రామానికి చెందిన రైతులు తెలిపారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించి ఇబ్బంది లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# పోలీసుల అదుపులో గోరంట్ల మాధవ్



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణి భారతిపై వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్‌పై దాడికి యత్నించిన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని నగరంపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వైఎస్ భారతిపై టీడీపీకి చెందిన చేబ్రోలు కిరణ్ కుమార్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. దీంతో టీడీపీ అధిష్టానం వెంటనే స్పందించి చేబ్రోలు కిరణ్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. అతడిని వెంటనే అరెస్ట్ చేయాలంటూ గుంటూరు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో కిరణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత అతడిని గుంటూరు తరలిస్తుండగా.. ఈ విషయం తెలుసుకున్న గోరంట్ల మాధవ్ పోలీసు వాహనాలను వెంబడించి కిరణ్‌ను తీసుకు వెళ్తున్న వాహనాన్ని అడ్డుకొని... అతడిపై దాడికి యత్నించాడు. దీంతో గోరంట్ల మాధవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని నగరంపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# సమిష్టిగా పనిచేయాలి : మంత్రి గుమ్మడి

- రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పనిచేయాలని సూచన
- మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన వైసీపీ నాయకులు... ఆహ్వానించిన సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేయాలని, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకుని సమర్థవంతంగా పనిచేయాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు, రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. గురువారం మెంటాడ మండలంలోని 31 పంచాయతీల ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష చేయడంతో పాటు ప్రజల సమస్యలపై స్పందనతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో తాగునీరు మరియు రోడ్డు సదుపాయం కచ్చితంగా మన ప్రభుత్వం అందేలా చేస్తుందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో 100కి 100 శాతం అన్ని సీట్లు మనమే గెలుచుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ పథకాల అమలు అన్ని అమలు జరుగుతున్నాయని ప్రజలకి తెలిసేలా నాయకులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతతో పనిచేసి ప్రజల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

**టీడీపీలో భారీ చేరికలు**

మెంటాడ మండలం ఆగురు పంచాయతీ నుంచి ఎక్స్ సర్పంచ్ పెంటి అవురయ్య ఆధ్వర్యంలో 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ తరపున అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సమీక్ష**

రాష్ట్రంలో అమలవుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించడానికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గురువారం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి, సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, వివిధ శాఖల అధికారులు, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మరియు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, అందువల్ల అధికార యంత్రాంగం ప్రతిష్టాత్మక పథకాల అమలులో పారదర్శకతతో పాటు వేగాన్ని పాటించాలని సూచించారు. ముఖ్యంగా పల్లె ప్రగతి, హరిత హారం, పండుగలకు సంబంధించి సముదాయ శుభ్రత, పల్లెవాడికి నీటి సరఫరా, నూతన పింఛన్ల పంపిణీ, గృహ నిర్మాణాల పురోగతి, విద్యుత్ సరఫరా మరియు పాఠశాలల ఆధునీకరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, వారి అవసరాలు అధికారుల దృష్టికి వచ్చాక వెంటనే స్పందించేలా వ్యవస్థ ఏర్పాటవ్వాలన్నారు. ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని, వారి సూచనలు, అవసరాలను పరిగణనలోకి తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలన్నారు. సమావేశం ముగింపులో చేపట్టిన ప్రాధాన్యతా ప్రాజెక్టులపై సమయపాలనతో కూడిన కార్యాచరణ రూపొందించాలని మంత్రి ఆదేశించారు. తద్వారా ప్రతి గ్రామం అభివృద్ధి పరంగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేదరికం లేని సమాజమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం

- రూ.12 లక్షలు చెక్కులు పంపిణీ చేసిన కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం...



రామచంద్రపురం (చైతన్యరథం): పేదరికం లేని సమాజాన్ని నిర్మించి, సమ సమాజ స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. ప్రధానమంత్రి అనుసుచిత్ జాతీయ అభ్యుదయ యోజన పథకంలో (పి ఎం ఎ జే వై) భాగంగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కాస్ట్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ వర్గానికి చెందిన మహిళలుకు జీవనోపాధి పొందు నిమిత్తం మంజూరైన చెక్కులు రూ. 12 లక్షలను ఆయన గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజవర్గంలోని కె.గంగవరం మండలంలో నలుగురు లబ్ధిదారులకు, రామచంద్రపురం మండలంలోని నలుగురు లబ్ధిదారులకు వెరసి 8 మంది మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పేదరికం లేని సమాజం నిర్మించే దిశగా కృషి చేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎస్సీ మహిళలకు జీవన ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన అభివృద్ధి మెరుగుపరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని సత్యం అన్నారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలలో ఉన్న ఎస్సీ మహిళలకు జీవనోపాధి కల్పించే దిశగా ప్రభుత్వాలు ఈ పథకం అమలు చేయటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డిఎ ఏ పి యం అర్జున్, రామచంద్రపురం, కె. గంగవరం మండలాల మహిళా సంఘాల అధ్యక్షులు వి సూర్య కుమారి, గుత్తుల దుర్గాదేవి, కుక్కల సత్యవతి, పలువురు డ్వాక్రా యనిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# గట్టి సోదరులను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కడియం (చైతన్యరథం): పితృ వియోగంతో బాధపడుతున్నారు కడియం మండలం కడియపులంకకు చెందిన గట్టి సుబ్బారావు, నరసయ్య సోదరులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం పరామర్శించారు. తొలుత గట్టి సత్యనారాయణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యనారాయణమూర్తి రాజకీయంగా ఎందరికో ఆదర్శనీయులని వారు కొనియాడారు. ఈ నాయకులతో పాటు వెలుగుబంటి నాని, రావిపాటి రామచంద్రరావు, పాటంశెట్టి రవి,చిలువూరి సతీష్ రాజు,పుల్లా రామారావు, కొత్తపల్లి శివాజీ,గంగుమళ్ల సత్యనారాయణ,ఆల్ ఇండియా నర్సరీ సంఘం మాజీ అధ్యక్షులు పల్ల సుబ్రహ్మణ్యం, పల్ల సత్తిబాబు,వారా రాము,ఆత్రేయపురం తాసిల్దార్ రాజేశ్వరరావు,నిడదవోలు సీఐ తిలక్,కర్రి యేసయ్యా, సుంకర గోవిందు, మాజీ ఉపసర్పంచ్ రత్నం కృష్ణమూర్తి, పల్ల గణపతి, వైస్ ఎంపీపీలు పంతం గణపతి,కలిదిండి విశాలాక్షి గోవిందు, పొట్టిలంక, మురమండ మాజీ సర్పంచులు కొత్తపల్లి రాజకాపు, తదితరులు గట్టి సోదరులను పరామర్శించిన వారిలో ఉన్నారు

## సీసీ రోడ్డును ప్రారంభించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గల యూనియన్ బ్యాంక్ నుండి గడ్డి కోలనీ వరకు గల సీసీ రోడ్డును గురువారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. రహదారులు నిర్మాణం కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, ఏఎంసీ చైర్మన్ కడ్రక కళావతి, డొంకాడ రామకృష్ణ, వెంపటాపు భారతమ్మ, చిన్న, రాజేష్, లక్ష్మణరావు, సుబ్బలక్ష్మి, ఎంపీడీవో సాల్మన్ రాజ్, మండల ఇంజనీరింగ్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు



పార్వతీపురం (చైతన్యరథం): ఎమ్మెల్యే బోనెల విజయచంద్రకు వినతి పత్రం అందజేసిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని నియోజక వర్గంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్ చంద్రకు వినతిపత్రం అందజేశారు. 19 ఏళ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తమ వస్తది వేతనం కింద రూ.26000 అందజేయాలని, మ్యాన్ డేస్ టార్గెట్‌ను రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విధానాన్ని రద్దుచేసి అందరిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కు అందజేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# బడుగుల భవంతికి నేడే శుభారంభం

- నెరవేరిన అణగారిన వర్గాల కల
- పూలే జయంతి రోజు ఆరంభానికి సిద్ధం
- రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో బీసీ భనానికి మోక్షం



ఎచ్చెర్ల (చైతన్యరథం): రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిపై జిల్లా ప్రజానీకం ప్రశంసల జల్లు కురిపించారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో రూపుదిద్దుకున్న బీసీ భవనం నేడు ప్రారంభానికి ముస్తాబవుతుంది. రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో ఇందుకు సంబంధించిన పనులు అన్నీ పూర్తి అయ్యాయి. 2014 –19 మధ్య రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో బీసీ భవనంకు రూ.5 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అప్పుడు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో భవన నిర్మాణ పనులను పూర్తిగా గాలికొదిలేశారని అన్నారు. కోట్ల విలువ చేసే భవంతి ఎటువంటి పురోగతి లేకుండా అతీగతీ లేకుండా పోయింది. మళ్లీ కూటమి సర్కారు అధికారంలోకి రాగానే తన వంతు బాధ్యతగా నిధులు వెచ్చించి ఆధునిక వసతులతో ఈ భవంతిని అందుబాటులోకి తెచ్చింది. ఇందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు చొరవే కీలకం. నేడు బడుగుల ఆశాజ్యోతి సంఘ సంస్కర్త జ్యోతీరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఈ భవంతి ప్రారంభం కానుంది.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**•వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు కొరత లేకుండా చూడాలన్న ఎమ్మెల్యే గోరంట్ల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావ్ వేడుకలను పురస్కరించుకొని రూరల్ నియోజకవర్గంలో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. గురువారం ఉదయం పిడింగొయ్యి పంచాయతీ నందు 20.80 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ అలాగే కవలగొయ్యి నందు 63 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ మరియు బుచ్చయ్య నగర్ నందు 58.50 లక్షల రూపాయలతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌లను ఎమ్మెల్యే గోరంట్ల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తుందని, పిడింగొయ్యి పంచాయతీ నందు ఒక 1కోటి 42.30 లక్షల రూపాయలతో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ రెండు వాటర్ ట్యాంకులను ప్రారంభించుకున్నామని, చాలా సంతోషంగా ఉందని, కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని దానిలో భాగంగా మనదరికీ అందుబాటులో ఈ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ను ప్రారంభించామని, ప్రజలందరూ విధిగా తగు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, వెల్నెస్ సెంటర్ చుట్టూ త్వరలో కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని, మరింత సుందరంగా తీర్చి దిద్దుతామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే కవలగొయ్యి, బుచ్చయ్య నగర్ నందు రెండు వాటర్ ట్యాంకులను ప్రారంభించామని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా, ప్రజలకు త్రాగునీరు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా వచ్చే సంవత్సరం నాటికి ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి అందిస్తామని తెలిపారు. పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మార్ని వాసుదేవ్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, మట్ట శ్రీను, బొప్పన నాగేశ్వరరావు, బొప్పన శ్రీను, కోరాడ వెంకటేష్, కందిరెల్లి సత్తిబాబు, మరుకుర్తి వెంకటేశ్వరరావు, ముప్పిడి రాంబాబు, మార్ని దొరబ్బాయి, వల్లెపల్లి ప్రసాద్ చౌదరి (బాబుఖాన్) ,ఎల్ల రామకృష్ణ, కాప శ్రీను, గెద్దం ప్రభుదాస్, దేవరలంక మంగాయమ్మ, కేదారి, తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ ఆయకట్టు రైతులకు 2026 జూన్‌కి నీరు : మంత్రి నిమ్మల



అమరావతి (చైతన్యరథం): వెలిగొండ రిజర్వాయర్‌ను 2026 జూన్ కల్లా నింపి సదరు ఆయకట్టు రైతులకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్లు జల వనరుల శాఖ మంత్రి చెప్పారు. ఈ మేరకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమకు దిశా నిర్దేశం చేశారని ఆయన పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిపై, అమరావతి సచివాలయంలో బుధవారం ఇరిగేషన్ అధికారులతో, మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వెలిగొండపై చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనులు పరుగులు పెట్టిస్తుండగా, జగన్ హయాంలో వెలిగొండను పూర్తి చేసేసినట్లు పచ్చి అబద్ధాలు ఆడారు. జాతికి అంకితం కూడా చేసేసారు. జగన్ అబద్ధాల పాలనకు ఇది పరాకాష్ట అంటూ నిమ్మల దుయ్యబట్టారు. మోసం, దగాతో జనాల్ని భ్రమింప చేయటంలో జగన్‌ను మించిన వాడు లేడు అన్నారు.ఇప్పటివరకు 7 వింతలే తెలుసు. చేయని పనులు చేశామని, వాటికి ప్రారంభోత్సవాలు కూడా చేసేయడం ప్రజలు ఎనిమిదో వింతగా భావిస్తున్నారని నిమ్మల ఎద్దేవా చేశారు. ఇదే తరుణంలో పాలనాదక్షత గల తమ ముఖ్యమంత్రి చంద్రబాబు 30 ఏళ్ల క్రితం తాను ప్రారంభించిన వెలిగొండ ప్రాజెక్టు, ఇంకా పూర్తవ్వకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మంత్రి నిమ్మల చెప్పారు. నిర్వాసితులకు 880 కోట్లు పరిహారం అందించాల్సి ఉండగా, జగన్ ఒక్క రూపాయి పరిహారం అందించ లేదన్నారు. వెలిగొండ పూర్తవ్వాలంటే ఇంకా 4వేల కోట్లు కావాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఆగిపోయిన వెలిగొండ ప్రాజెక్టు పనులను పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. టన్నెల్‌లో ఉన్న టిబిఎం మెషిన్ తొలగించడానికి కోర్టు కేసు అడ్డంకిగా ఉన్న నేపధ్యంలో, బైపాస్ టన్నెల్ నిర్మాణం, సాధ్యా సాధ్యాలపై చర్చిస్తున్నామని వివరించారు.హెడ్ రెగ్యులేటర్, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నామని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. ఏది ఏమైనా 2026 జూన్ కల్లా వెలిగొండ రిజర్వాయర్ నింపి ఆయకట్టు రైతులకు నీరు అందించే దిశగా శక్తివంచనమేరకు కృషి చేస్తున్నామని చెప్పారు.

# ఫిన్లాండ్ వాసుల జీవితాలు ప్రపంచానికే ఆదర్శం



ఫిన్లండ్ (చైతన్యరథం): తెలుగుదేశం ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకు రావాలనే కృతనిశ్చయంతో వుందని మాజీ ఎమ్మెల్సీ ఏ.యస్.రామకృష్ణ అన్నారు. బుధవారం సాయంత్రం ఫిన్లాండ్ రాజధాని హెల్సింకీలో తెలుగు సంఘాలు, తెలుగుదేశం పార్టీ అభిమానులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫిన్లాండ్ కల్చరల్ అసోసియేషన్ స్పోర్ట్స్ అధ్యక్షుడు రామకృష్ణ వెలగపూడి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... విద్యారంగంలో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఫిన్లాండ్ దేశాన్ని సందర్శించటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒక్క విద్యా రంగంలోనే కాదు హేపీనెస్ ఇండెక్స్‌లో కూడా ముందు వరసలో నిలిచిందన్నారు. విద్యారంగంలో సంస్కరణలు తీసుకురావడానికి హేపీనెస్ ఇండెక్స్ ఆంధ్రప్రదేశ్‌ను ముందు వరసలో వుంచటానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని సర్వనాశనం చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం దానిని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ... ఫిన్లాండ్ వాసుల జీవితాలు ప్రపంచానికే ఆదర్శమన్నారు. మంచి పౌరుడిగా ఎదగడానికి ఇక్కడ పసి వయసులోనే బీజం వేస్తున్నారు. మార్కులకు, ర్యాంకులకు ప్రాధాన్యత ఇవ్వకుండా విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయం. అనంతరం కొన్ని స్కూళ్లను, యూనివర్సిటీలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వెంగళరావు సాధినేని, ఫిన్లాండ్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కాకర్ల, శ్రీనివాస్ నాగబోయిన, రమేష్ శరణు, సుధాకర్ చల్లగుంట్ల, నక్కా కిషోర్, సుదర్శన్ బాబు నాగినేని తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం

**•బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ లో గురించి పోలీసులకు చెప్పండి**

**•మీ పేరు గోప్యంగా ఉంచుతారు... ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, మళ్ళీ ఎక్కడైనా బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. గురువారం 39వ వార్డులో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... మీ భద్రత మా బాధ్యత కార్యక్రమం ద్వారా బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్‌లను అణచివేశామని, మళ్ళీ వారి గురించి మహిళలు చెబుతున్నారని, పోలీసులకు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, రోడ్లు, కాలువల గురించి అడగక ముందే వాటిని నిర్మిస్తున్నామని ఆయన చెప్పారు. లింగం పేట, ఆదెమ్మ దిబ్బ వాంబే గృహాల ప్రాంతంలో మేజర్ డ్రైనేజీ పూర్తవుతోందని ఆయన చెప్పారు. వర్షా కాలంలో ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. లింగంపేట వాంబే గృహాలకు తమ కుటుంబం చేసిన సేవలు ఎవరూ చేయలేదని, మేయరుగా తన తల్లి, ఎమ్మెల్సీగా తన తండ్రి ఆదిరెడ్డి అప్పారావు, ఎమ్మెల్యేగా తన సతీమణి ఆదిరెడ్డి భవాని, ఇప్పుడు ఎమ్మెల్యేగా తాను సేవలు, సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఆయన నవ్వుతూ చెప్పారు. నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

# అట్టహాసంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

**• టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు**

ఏలూరు (చైతన్యరథం): ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులు, బాలింతలు, గర్భిణులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. శాంతినగర్‌లోని ఎంపీ మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. టీడీపీ ప్రొఫెషనల్ వింగ్ ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు ఆరేపల్లి శివ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతూ శిబిరానికి తరలివచ్చిన వారికి నేత్రవైద్య నిపుణులు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మాదేపల్లిలోని ప్రేమాలయంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. కూటమి నాయకులు షేక్ కరీముల్లా, నందిగం రవిచంద్ర (నాని) ఆధ్వర్యంలో కోటదిబ్బలో గల మూగ, చెవిటి ఆశ్రమంలో దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దిబోయిన శివప్రసాద్, పూజారి నిరంజన్, రెడ్డి నాగరాజు, నందిగం సీతారామ తిలక్ (బాబి), ఆర్ఎన్ఆర్ నాగేశ్వరావు, కాట్రు బాలకృష్ణ, త్రిపర్ణ రాజేష్, పి. సంధ్య, ఆలూరి రమేష్, శాఖమూడి మహేష్, షేక్ కరీముల్లా, అశోక్ గజపతిరాజు, మరం బాలు, విశ్రాంత జడ్జి సీతఃఉ కుమారస్వామి, ఎంపీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జయప్రదం చేయండి

జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): ఏప్రిల్ 11 సాయంత్రం 5 గంటల నుంచి అశ్వారావుపేట రోడ్డులోని ఆలపాటి గంగాభవాని కళ్యాణ మండపంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని కూటమి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ యాదవ్ చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఇతర ముఖ్య నేతలు హాజరవుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలే జీవిత విశేషాలు తెలియజేయడంతో పాటు ఎంపీ, ఎమ్మెల్యే లకు ఘన సన్మానం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ బీజేపి నాయకులు కార్యకర్తలతో పాటు పూలే సిద్ధాంత అభిమానులు హాజరవ్వాలని కోరారు. దీనికి సంబంధించి సన్నాహక సమావేశం స్థానిక టౌన్ హాల్ నందు ఏర్పాటు చేశారు. అనంతరం ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ జన్మదినం సందర్భంగా నేతలంతా కలిసి కేక్ కట్ చేసి ఆయన జన్మదినాన్ని ఘనంగా జరిపారు. ఫోన్లో ఎంపీ మహేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన : భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం) : ప్రజల వద్దకే ప్రభుత్వ పాలనను చేరువ చేసేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. గురువారం పెదకూరపాడులో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న భాష్యం ప్రవీణ్ కుమార్ ప్రజల నుంచి పెద్దఎత్తున అర్జీలను స్వీకరించారు. స్వయంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజాదర్బార్‌లో వచ్చే ఫిర్యాదులను వంద శాతం పరిష్కరించేలా అధికారులు పని చేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బేగం, ఎంపీడీవో హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేమూరులో పార్టీ విస్తృతస్థాయి సమావేశం



వేమూరు (చైతన్యరథం): ప్రతి 60 మంది ఓటర్లకు కుటుంబ సాధికార సారధులను నియమించుకోవాలని, రాబోయే రోజుల్లో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి, అన్ని కమిటీలను నియమించుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. గురువారం భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. భట్టిప్రోలు గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో టీడీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... వేమూరు నియోజకవర్గంలో మనం అనుకున్న దానికంటే కూడా సభ్యత్వ నమోదు ఎక్కువ చేశారని, అందుకు ప్రతిఒక్కరిని అభినందించారు. ఈ కమిటీలలో ఎవరికైనా పదవి కావాలని అంటే వారు తప్పనిసరిగా కుటుంబ సాధికార సారధిగా ఉండాలి. అలా ఉంటేనే వారికి పదవి అనేది ఇవ్వడం జరుగుతుంది. నాయకులు ప్రతి ఒక్కరూ ఇది గమనించుకొని కేఎస్ఎస్‌లను వీలైనంత త్వరగా పూర్తిచేసి అందించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థకు నారా లోకేష్ కృషి : కాగిత



పెడన (చైతన్యరథం): రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు నారా లోకేష్ పెద్దఎత్తున కృషి చేస్తున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. గురువారం బంటుమిల్లి మండలం బంటుమిల్లి గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, ఆధునికీకరణ చేయు పనులకు శంఖుస్థాపన కార్యక్రమంలో పెడన నియోజకవర్గం కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతికొద్ది రోజుల్లోనే డిగ్రీ కళాశాలకు రూ.5కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా పెడన నియోజకవర్గంలో ఎన్ఆర్‌జీఎస్ రూ.22 కోట్ల నిధులతో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, గ్రామాల అభివృద్ధి చేయడం జరుగుతుందని పెడన నియోజకవర్గంలో సగంలో ఆగిపోయిన స్కూల్స్ అన్నిటికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిధులు కేటాయించారని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎన్‌బీ నిధుల ద్వారా పెడన నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు రూ.9 కోట్ల 20 లక్షలు విడుదల చేసింది అని తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల 27వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రైజ్‌లను అందించడం జరిగింది.

## రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం రామవరపాడు గ్రామంలోని సిండికేట్ బ్యాంక్ కాలనీలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు డ్రైనేజీలను గురువారం సాయంత్రం ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిండికేట్ బ్యాంక్ కాలనీ రామాలయం వీధి ఎన్టీఆర్ పార్కు రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిండికేట్ బ్యాంక్ కాలనీ చివర ప్రాంతాల్లో వీధిలైట్లు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ప్రజలు యార్లగడ్డకు విన్నవించగా వెంటనే స్పందించిన ఆయన తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులతో సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. గ్రామాల్లోని అద్వాన్న రహదారులను పునర్నిర్మిస్తున్నామని, డ్రైనేజీలు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రామరపాడు నిర్మాణూరు గ్రామాల్లో ఏలూరు కాలవ పై వంతెన నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వాన్ని ప్రతిపాదనలు పంపించానని ఈ సమస్యపై రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తావించిన సంగతి యార్లగడ్డ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వద్రాణం హరిబాబు, టీడీపీ నాయకులు కొల్ల ఆనంద్ కుమార్, గ్రామ సర్పంచ్

## చట్టాలను కాపాడే వ్యవస్థలపై జగన్‌రెడ్డి దాడి : దేవినేని ఉమామహేశ్వరరావు



గొల్లపూడి (చైతన్యరథం) : బెయిల్‌పై ఉన్న ముద్దాయిలు చట్టాలను కాపాడే వ్యవస్థలను బెదిరించేలా బరితెగిస్తూ మాట్లాడడం దారుణమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పోలీసు, న్యాయ వ్యవస్థలు జగన్‌పై ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని పేర్కొన్నారు. జగన్ మాటలు, ప్రవర్తన అతనిలో అభద్రతా భావాన్ని బయట పెడుతున్నాయన్నారు. చట్టంలో ఉన్న లొసుగులను అడ్డంపెట్టుకుని దశాబ్దం పైగా జగన్ బెయిల్‌పై ఉన్నారని విమర్శించారు. ప్రజావేదిక విధ్వంసంతో పాలనను మొదలు పెట్టిన జగన్‌కు ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. జగన్ ఎలాంటి భాష మాట్లాడుతున్నారో అదే భాషను ఆ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.. పోలవరం, అమరావతి పనులను పరుగులు పెట్టిస్తుంటే చూసి తట్టుకోలేకపోతున్నారని తెలిపారు. మరోసారి పోలీసులపై విమర్శలు చేస్తే తగ్గిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందన్నారు.

## వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు..!

గుంటూరు (చైతన్యరథం): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతీపై వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్‌పై దాడికి యత్నించిన ఆ పార్టీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని నగరంపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చేబ్రోలు కిరణ్‌ను పోలీస్ గురువారం అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని వాహనంలో గుంటూరు తరలించే క్రమంలో గోరంట్ల మాధవ్ అడ్డుకున్నారు. ఆ క్రమంలో అతడిపై గోరంట్ల మాధవ్ దాడికి యత్నించారు. అయితే మాధవ్ ప్రయత్నాన్ని గుంటూరు పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గుంటూరు నగరంలోని చుట్టుగుంట సెంటర్‌లో మాధవ్‌ను పోలీసులు పట్టుకున్నారు. అనంతరం అతడిని పీఎస్‌కు తరలించారు.

మరోవైపు వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతీపై చేబ్రోలు కిరణ్ కుమార్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. దీంతో టీడీపీ అధిష్టానం వెంటనే స్పందించింది. చేబ్రోలు కిరణ్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. అక్కడితో ఆగకుండా అతడిని వెంటన అరెస్ట్ చేయాలంటూ గుంటూరు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో చేబ్రోలు కిరణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత అతడిని గుంటూరు తరలిస్తుండగా.. ఈ విషయం తెలుసుకున్న గోరంట్ల మాధవ్ వెంటనే అలర్ట్ అయ్యారు. ఆ క్రమంలో చేబ్రోలు కిరణ్‌పై దాడి చేసేందుకు ఉద్యుక్తుడయ్యారు. దీంతో చేబ్రోలు కిరణ్‌ను తీసుకు వెళ్తున్న వాహనాన్ని అడ్డుకొని... అతడిపై దాడికి యత్నించడంతో.. గోరంట్ల మాధవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## ఫ్రాంక్‌ఫర్ట్‌లో ఘనంగా ఉగాది వేడుకలు... పాల్గొన్న తెలుగు కుటుంబాలు







ఫ్రాంక్‌ఫర్ట్ (చైతన్యరథం): తెలుగు వెలుగు జర్మనీ సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఏప్రిల్ 8న ఫ్రాంక్‌ఫర్ట్ నగరంలో ఘనంగా జరిగాయి. ఫ్రాంక్‌ఫర్ట్, పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగు కుటుంబాలు పాల్గొని.. సంగీతం, నృత్యం, సంప్రదాయ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముందుగా సంఘం వ్యవస్థాపకులు సాయిరెడ్డికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం జనరల్ సెక్రటరీ సూర్యప్రకాష్ వెలగా మాట్లాడుతూ.. తెలుగు కమ్యూనిటీ ఇటీవల వేగంగా ఎదుగుతోందని, కొత్తగా చేరిన కుటుంబాలను మన తెలుగు వెలుగు కుటుంబంగా హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. తెలుగు భాష, సంస్కృతి, ఐక్యతకు ఈ వేడుక ప్రతీకగా నిలిచిందన్నారు. సాయిరెడ్డి ఆశయ సాధనకు కృషిచేస్తామని తెలిపారు. ఈ వేడుకకు ఫ్రాంక్‌ఫర్ట్ బర్గర్ మాస్టర్ శ్రీమతి నసరిన్ ఎస్కందారి-గ్ర్యూన్‌బర్గ్ ముఖ్య అతిథిగా హాజరై జర్మనీలో తెలుగు సమాజానికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఉగాది సంబరాల్లో చిన్నారులు, యువత, కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరినీ అలరించాయి. ఈ కార్యక్రమాన్ని ప్రీతం బొడా విట్టల్, ఆదర్శ్ వంగల సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో చంద్రబాబు ఎంతో మంది పేదల ప్రాణాలు కాపాడుతున్నారు

**●చెక్కులు పంపిణీ చేసిన మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**



కొండపి (చైతన్యరథం): సీఎంఆర్ఎఫ్‌తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. కొండపి నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం నాడు తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# నమ్మి ఓటేసిన ప్రజల సమస్యలు తీర్చడమే ధ్యేయం

**●కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**



కావలి (చైతన్యరథం): నమ్మి ఓటేసి తనను ఎమ్మెల్యే చేసిన ప్రజల సమస్యలు తీర్చడమే ధ్యేయమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "సమస్య మీది పరిష్కారం నాది" అనే నినాదంతో "ఇంటింటికీ ఎమ్మెల్యే" అనే కార్యక్రమానికి గురువారం ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలోని 35వ వార్డులో ఆయన పర్యటించారు. వార్డులోని ప్రతి వీధిలో పర్యటించిన ఆయన ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడు తీర్చగల సమస్యలను తక్షణమే పరిష్కరించారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నీటికి ఇబ్బందులు పడుతున్న వార్డులోని ఒక ప్రాంతానికి రూ.23 లక్షలతో మంచినీటిని అందిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగా చేపట్టవలసిన సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. వీధిలో ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్థంబాలను మార్చమని ప్రజలు కోరగా, తక్షణం మార్పునకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇల్లు లేని వాళ్ళు, పెన్షన్ రాని వారి నుండి అర్జీలను స్వీకరించారు. ప్రతి సమస్యకు నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఎప్పుడో ఎన్నికలప్పుడు కనపడే నాయకులు, సంవత్సరం తిరగకముందే తమ కళ్ళ ముందు కనపడుతూ, తమ సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కార మార్గాలు తెలుపుతూ, ముందుకు వెళుతూ ఉంటే ప్రజల ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, మున్సిపల్ డిఈ సాయి రాం, వివిధ శాఖల అధికారులు, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష తేదీ మారింది - ఎప్పుడంటే

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికిగాను ఆరో తరగతి ప్రవేశ పరీక్ష తేదీలో మార్పు చోటు చేసుకుంది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్ష ఏప్రిల్ 20న జరగాల్సి ఉండగా ఈస్టర్ పర్వదినం సందర్భంగా ఏప్రిల్ 21కి రీషెడ్యూల్ చేసినట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ మార్చిన తేదీలను గమనించాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏ మండలంలో ఆదర్శ పాఠశాలలు ఉన్నాయో అక్కడే మార్పు చేసిన తేదీ ప్రకారం ఏప్రిల్ 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించే పరీక్షకు హాజరు కావాలని సూచించారు. హాల్‌టికెట్లు అందుబాటులోకి వచ్చాక విద్యార్థులు www.cse.ap.gov.in లేదా www.apms.apcfss.in వెబ్‌సైట్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

# అధికారం లేకపోయినా అహంకారం ప్రదర్శిస్తున్న వైసీపీ నాయకులు : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



గుంటూరు (చైతన్యరథం): "చేసిన దుర్మార్గాలకు, అరాచకాలకు ప్రజలు అధికారాన్ని తొలగించి ఇంట్లో కూర్చోబెట్టిన వైసీపీ నాయకులకు అహంకారం మాత్రం తగ్గలేదు. ఇందుకు నిదర్శనమే మాజీ ఎంపీ గోరంట్ల మాధవ వ్యవహారం." అని పొన్నూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువార ఆయన మీడియాతో మాట్లాడుతూ... పోలీసుల సమాచారం లేనిదే మాధవ్ సంఘటన స్థలానికి ఏ విధంగా చేరుకున్నాడు? పోలీసులలో ఉన్న వైసీపీ సానుభూతిపరుల సమాచారంతోనే వైసీపీ నేత మాధవ్... కిరణ్ వెహికల్‌ని ఫాలో అవుతూ వచ్చి పోలీసుల సమక్షంలో దాడి చేశాడు. యూట్యూబర్ చేబ్రోలు కిరణ్ వైసీపీ నాయకుల కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కూటమి ప్రభుత్వమే స్పందించి చట్టపరంగా కిరణ్‌ను శిక్షించేందుకు అరెస్టు చేసి చిత్తశుద్ధి నిరూపించుకుంది. కానీ పోలీస్ కస్టడీలో కిరణ్‌పై దాడికి పూనుకోవటానికి గోరంట్ల మాధవ్ చేసిన దుస్సాహసం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ. చేబ్రోలు కిరణ్‌ను అరెస్టు చేసిన తదనంతరం కిరణ్ తరలించే మార్గాలు ప్రాంతాలు గోరంట్ల మాధవకు ఎలా తెలిసాయని ముందస్తు పథకం ప్రకారమే గోరంట్ల మాధవ్ కస్టడీలో ఉన్న కిరణ్‌పై దాడికి పాల్పడ్డాడు. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి కిరణ్‌ను తరలిస్తున్న మార్గాలను వైసీపీ నాయకులకు తెలియజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని లేదంటే పోలీస్ కస్టడీలో కిరణ్‌పై జరిగిన దాడి పోలీసుల వైఫల్యమే. అని ధూళిపాళ్ళ నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆస్తులు అమ్ముతున్నామనే ప్రచారం పూర్తి అబద్ధం



నెల్లూరు (చైతన్యరథం): వక్ఫ్ బోర్డు ఆస్తులు అమ్ముతున్నామనే ప్రచారం పూర్తి అబద్ధమని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు. బోర్డుకు సంబంధించిన ఆస్తులు లీజుకు మాత్రమే ఇస్తారని ఆయన పేర్కొన్నారు. బుధవారం అమరావతిలో అబ్దుల్ అజీజ్ విలేకర్లతో మాట్లాడుతూ.. 30 వేల ఎకరాలు వక్ఫ్ బోర్డు భూములున్నాయన్నారు. వాటి నుంచి వచ్చే ఆదాయం ద్వారా పేద ముస్లింలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాలు ముస్లింలకు అందేవి కావన్నారు. ఏ పని చేయాలన్నా నిధులు సైతం ఉండేవి కావని ఆయన గుర్తు చేశారు. గతంలో ఏమైనా ముస్లింలకు కావాలంటే.. వక్ఫ్ బోర్డు నుంచి వస్తాయని అనుకునే వాళ్ళమన్నారు.

**రంజాన్ తర్వాత రమ్మన్నారు..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి వక్ఫ్ బోర్డ్‌కు 60 వేల ఎకరాలపైనే ఆస్తులున్నాయని గుర్తు చేశారు. ఈ రోజుకు ఆ వక్ఫ్ బోర్డ్ వివరాలు తెలంగాణలోనే ఉన్నాయని చెప్పారు. 70 శాతం నిధులు అక్కడే ఆగిపోయాయని తెలిపారు. తాను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అయిన తర్వాత తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌ని కలిశానన్నారు. అయితే రంజాన్ అయిన తర్వాత మీరు అధికారికంగా రావాలని ఆయన పేర్కొన్నారని చెప్పారు.

**వివరాలు తెలుసుకొంటున్నా..**

తాను చైర్మన్ అయిన తర్వాత పూర్తి స్థాయిలో వివరాలు తెలుసుకొంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఆస్తులు అన్యాక్రాంతం కావడానికి ముఖ్య కారణం.. ఈ ఆస్తులను పూర్తి స్థాయిలో వినియోగించుకోక పోవడమేనన్నారు. వక్ఫ్ బోర్డ్ ఆస్తులను ఏ విధంగా వినియోగించాలనేది తెలుసుకోవాలన్నారు.

**హిందూ దేవాలయాల ఆస్తులు ఎలాగో.. అలాగే..**

ఇప్పటి వరకు 34 వేల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని వివరించారు. సీఎం చంద్రబాబు ఒక్కటే చెప్పారు.. హిందూ దేవాలయాల ఆస్తులు ఏ విధంగా కాపాడుతారో అదే విధంగా వక్ఫ్ ఆస్తులను కాపాడాలన్నారన్నారు. వక్ఫ్ బోర్డులో ఉన్నత విద్యావంతులు వున్నారన్నారు. ముస్లిం బిడ్డలు కార్పొరేట్ విద్యలు చదువుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం : కొండయ్య



చీరాల (చైతన్యరథం): నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా నివేశన స్థలాలు - 80, పెన్షన్ - 45, రేషన్ కార్డులు - 25 అర్జీలు అందినట్లు చెప్పారు. ప్రాధాన్యతాక్రమంలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కొద్ది రోజుల్లో నియోజకవర్గంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూసీ ఆధ్వర్యంలో జరిగే ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అర్జీదారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మూడు రోజుల పాటు పలు సేవలకు బ్రేక్



తిరుమల (చైతన్యరథం): తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం నుంచి సాలకట్ల వసంతోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మూడు రోజులపాటు.. అంటే ఏప్రిల్ 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివార్లు స్వర్ణ రథంపై తిరుమాఢ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. గురువారం తొలిరోజు ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్పస్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ నెల12 వరకు వసంతోత్సవాలు జరగనుండడంతో గురువారం నిర్వహించే తిరుప్పాడను టీటీడీ రద్దు చేసింది. అలాగే 3 రోజుల పాటు పలు అర్జిత సేవలు రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు తెలిపారు.

ఇదిలా ఉంటే, తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా కొనసాగుతోంది. ఇవాళ స్వామివారి దర్శనం కోసం 14 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. దీంతో సర్వదర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. ఇక బుధవారం శ్రీవారిని 62,076 మంది భక్తులు దర్శించుకోగా, 23,699 మంది తలనీలాలు సమర్పించారు. శ్రీవారి

# సాంప్రదాయ యుద్ధాలకు భిన్నంగా సైబర్ దాడులు

### - రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



చెన్నై: రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకునేందుకు కొందరు సైబర్ దాడులను సాధనాలుగా వినియోగిస్తున్నారని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం కూడా ఇందులో ఓ భాగమని వ్యాఖ్యానించారు. తమిళనాడులోని డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీలో గురువారం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలు, పరిస్థితులు సంప్రదాయ యుద్ధాలకు భిన్నంగా మారుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. నానాటికీ అభివృద్ధి చెందుతున్న సాంకేతికత మానవ ప్రమేయం లేని వ్యవస్థను సృష్టిస్తోంది. చాలా విషయాలను ఏఐ అంచనా వేయడం చూస్తున్నాం. ఇప్పుడు సంప్రదాయ యుద్ధాలు (భూమి, జల, వాయు మార్గాల్లో చేసే యుద్ధం) చేసుకునే కాలం పోయింది. ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోందన్నారు. ప్రస్తుతం మనమంతా 'గ్రే జోన్', హైబ్రిడ్ యుద్ధ శకంలో ఉన్నాము. రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకోవడానికి కొందరు సైబర్ దాడులను వినియోగిస్తున్నారు. ఆర్థిక యుద్ధం అనేది ఒక్క తూటా కూడా పేల్చకుండా రాజకీయ, సైనిక లక్ష్యాలను అమలుచేయగలవు. అందుకే వీటిని సాధనాలుగా మలుచుకుంటున్నారు. సైబర్, అంతరిక్షం. సమాచార యుద్ధాలు కూడా సంప్రదాయ యుద్ధంలా ఎంతో శక్తిమంతమైనవి. వీటితో పోరాడేందుకు బహుళ- డొమైన్ వాతావరణంలో సాయుధ దళాలు కలసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మన పొరుగునున్న ప్రాంతాల నుంచి మనపై పరోక్ష యుద్ధం జరుగుతోంది. అక్కడినుంచి ఉగ్రవాద ముప్పుతో ఇది మరింత తీవ్రమవుతోంది. సైబర్ దాడులకు బలికాకుండా ఉండాలంటే మనమంతా కలిసి పోరాడాలని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

### విమానం ల్యాండ్ చేసిన తరువాత గుండెపోటు

# ఎయిర్ ఇండియా పైలెట్ మృతి

న్యూఢిల్లీ విమానయాన సంస్థ ఎయిరిండియాలో పనిచేస్తోన్న 28ఏళ్ల పైలట్ గుండెపోటుతో మృతి చెందారు. విమానం ల్యాండ్ చేసిన తర్వాత అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం..

ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ అర్మాన్ బుధవారం శ్రీనగర్ నుంచి ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో విమానాన్ని ల్యాండ్ చేశారు. ఆ తర్వాత డిస్పాచ్ ఆఫీసుకు వెళ్లిన ఆయన అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. తక్షణమే స్పందించిన తోటి సిబ్బంది ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. కానీ దారిలోనే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అంతకుముందు విమానంలో కూడా వాంతులు చేసుకున్నారని సిబ్బంది తెలిపారు. విమానం ల్యాండ్ అయిన తర్వాత డిస్పాచ్ ఆఫీసుకు వెళ్లేముందు కాస్త నీరసంగా కనిపించారని, ఆ వెంటనే గుండెపోటుకు గురయ్యారని చెప్పారు. తమ కళ్లముందే సహోద్యోగికి ఇలా జరగడంతో వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయనకు ఇటీవలే వివాహం జరిగిందని చెప్పారు. ఈ ఘటనపై ఎయిరిండియా తీవ్ర విచారం వ్యక్తంచేసింది. అర్మాన్ ఆకస్మిక మృతికి తీవ్రంగా చింతిస్తున్నాం. ఆయన




కుటుంబం గురించే మా ఆలోచనంతా. ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి మా సహాయ సహకారాలు అందిస్తున్నాం. ప్రతిఒక్కరూ గోప్యత పాటించాలని, ఊహాగానాలు చేయొద్దని కోరుతున్నామనిని సంస్థ ప్రతినిధి అభ్యర్థించారు. ఈ ఘటన నేపథ్యంలో పైలట్ల పని గంటల గురించి మరోసారి చర్చ మొదలైంది.

# కూతురిని హత్యచేసిన తండ్రి

### - వేరే కులం యువకుడితో వెళ్లిపోయిందని కోపం

సమస్తీపూర్: వేరే కులం యువకుడిని ప్రేమించి, అతడితో వెళ్లిపోయిన కూతురుని మాయమాటలు చెప్పి ఇంటికి తీసుకొచ్చిన తండ్రి.. కసాయిగా మారి ఆమెను దారుణంగా హత్యచేశాడు. అనంతరం ఆ శవాన్ని బాత్ రూమ్‌లో పెట్టి తాళం వేశాడు. ఈ దారుణ సంఘటన బీహార్‌లోని సమస్తీపూర్‌లో ఇటీవల చోటు చేసుకుంది.

బీహార్‌లోని సమస్తీపూర్‌కు చెందిన ముకేష్ సింగ్ కుమార్తె సాక్షి మరో కులానికి చెందిన ఓ యువకుడిని ప్రేమించింది. అతడితో కలిసి ఈ ఏడాది మార్చి 4వ తేదీన ఢిల్లీ వెళ్ళిపోయింది. దీంతో ఆమె కోసం తీవ్రంగా గాలించారు. ఆమె ఢిల్లీలో ఉందన్న విషయం తెలుసుకొని ఇటీవల అక్కడికి వెళ్లాడు. ఆమెను బుజ్జగించి సమస్తీపూర్ తీసుకు వచ్చాడు. అనంతరం ఆమెను గుట్టు చప్పుడు కాకుండా చంపేశాడు. ఆమె మృతదేహాన్ని ఇంట్లోని బాత్ రూమ్‌లో పెట్టి తాళం వేశాడు. అయితే కన్న కూతురు కనిపించక పోయే సరికి సాక్షి తల్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఆ క్రమంలో సాక్షి ఏమైందంటూ భర్తను ఆమె ప్రశ్నించింది.

సాక్షి మళ్లీ ఢిల్లీకి వెళ్లిపోయింటూ భర్త చెప్పడం ఆమెను అంత నమశక్యంగా అనిపించలేదు. దీంతో అనుమానించి ఆమె.. పోలీసులకు సమాచారం అందించింది. పోలీసులు గురువారం ముకేష్ సింగ్ ఇంటికి చేరుకుని సోదాలు నిర్వహించారు. అందులోభాగంగా బాత్ రూమ్ నుంచి దుర్వాసన వెలువడం వారు గమనించారు. దీంతో తాళం పగలకొట్టి.. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆమె తండ్రి ముకేష్ సింగ్ మాత్రం అదృశ్యమయ్యారు. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో అతడిని పోలీసు అదుపులోకి తీసుకున్నారు. ఈ హత్య తానే చేసినట్లు పోలీసుల ఎదుట అంగీకరించాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందులోభాగంగా మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరోవైపు.. ఈ హత్యపై సాక్షి మేనమామ స్పందించారు. సాక్షి ఒక అబ్బాయిని ప్రేమించిందన్నారు. అతడు వేరే కులానికి చెందిన వారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈ హత్య జరిగి ఉంటుందని అభిప్రాయడ్డారు.

### పీరియడ్స్‌లో విద్యార్థిని..

# తరగతి గది బయటనే పరీక్ష రాయించిన వైనం

### - తమిళనాడు పాఠశాలలో దారుణం

చెన్నై: నెలసరి శుభ్రతపై ఓవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలసీలు రూపొందిస్తూ, అవగాహన కార్యక్రమాలు చేపడుతుంటే.. కొందరు మాత్రం కనీస విచక్షణ లేకుండా ప్రవర్తిస్తున్నారు. తినడం , నిద్ర పోవడం, స్నానం చేయడం.. ఇవన్నీ మనిషి రోజువారీ జీవితంలో చోటు చేసుకునే నిత్యకృత్యాలు. అలానే మహిళల విషయానికి వస్తే.. రుతుస్రావం (పీరియడ్స్) అన్నది కూడా పైన చెప్పిన వాటి మాదిరే అత్యంత సాధారణ విషయం. రుతస్రావ ప్రక్రియ వల్లే.. ఆడపిల్ల అమ్మగా మారి.. మరో జీవికి జన్మని వ్వగలుగుతుంది. కానీ మన సమాజంలో మాత్రం అలాంటి ప్రక్రియను ఏదో పాపంలా చూస్తారు. నేటికి కూడా పీరియడ్స్ గురించి బహిరంగంగా చర్చించాలంటే చాలా మంది ఇబ్బంది పడతారు. ఇప్పటికి కూడా చాలా ప్రాంతాల్లో పీరియడ్స్ సమయంలో వారిని ఇంటికి దూరంగా ఉంచుతారు. తమిళనాడులోని ఓ స్కూల్ యాజమాన్యం పీరియడ్స్ వచ్చిన విద్యార్థినిని క్లాస్ రూమ్ బయట కూర్చోపెట్టి పరీక్ష రాయించింది. ఈ అమానుష సంఘటన కోయంబత్తురులోని సెంగుట్టయి ప్రాంతంలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో బుధవారం వెలుగు చూసింది. 8వ తరగతి చదువుతున్న విద్యార్థినికి స్కూల్‌కి వచ్చాక పీరియడ్స్ వచ్చాయి. దాని గురించి ప్రిన్సిపాల్‌కి చెప్పింది. విషయం తెలుసుకుని స్టూడెంట్‌కి మద్దతుగా ఉండాల్సిన ప్రిన్సిపాల్ .. అమానుషంగా వ్యవహరించింది. పీరియడ్స్ రావడం మహా పాపం అన్నట్లుగా భావించి.. విద్యార్థినిని క్లాస్ రూమ్ బయట కూర్చొబెట్టింది. అక్కడే కూర్చోని పరీక్ష రాయాల్సిందిగా ఆదేశించింది.

క్లాస్ పిల్లలందరి ముందు ప్రిన్సిపాల్ ఇలా చేయడంతో ఆ విద్యార్థిని తీవ్రంగా మనస్థాపం చెందింది. బాధపడుతూనే క్లాస్ రూమ్ బయటకు వెళ్లి కూర్చొని.. అక్కడే పరీక్ష రాసింది. ఇంతలో విద్యార్థిని తల్లి స్కూల్‌కి వచ్చింది. కుమార్తె క్లాస్ బయట ఉండటం చూసి.. ఏమైందని ప్రశ్నించింది. అప్పుడా విద్యార్థిని.. జరిగిన దాని గురించి తన తల్లికి చెప్పింది. తన బిడ్డ పట్ల ఇంత అమానుషంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది ఆ తల్లి. బాలిక తల్లి ఈ ఘటనను వీడియోలో రికార్డ్ చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. కాసేపటికే అది వైరల్ గా మారడంతో ఆ పాఠశాల యాజమాన్యంపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు బాలిక తల్లి విద్యాశాఖ అధికారులను ఆశ్రయించి దీనిపై ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ జరుగుతోంది.

కాగా.. ఆ మధ్య ఉత్తరప్రదేశ్‌లోనూ ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. మీరట్‌లో 11వ తరగతి విద్యార్థిని పరీక్ష రాస్తుండగా నెలసరి వచ్చింది. శానిటరీ నాపికిన్ కావాలని అడగ్గా.. ఎగ్జామినర్ ఆమెను తరగతి గది నుంచి బయటకు పంపించేశారు. ఈ విషయం తెలుసుకున్న అమ్మాయి తండ్రి పోలీసులకు పిర్యాదు చేశారు.

# గట్టి భద్రత మధ్య ఢిల్లీకి

# తహవ్వూర్ రాణా



న్యూఢిల్లీ: 26/11 ముంబయి దాడుల కీలక సూత్రధారి తహవ్వూర్ హుస్సేన్ రాణా భారత్ చేరుకున్నాడు. అమెరికా నుంచి అతడిని తీసుకువచ్చిన విమానం గురువారం మధ్యాహ్నం ఢిల్లీ విమానాశ్రయంలో దిగినట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. విమానాశ్రయం వద్ద ఎస్‌డబ్ల్యుఏటీ కమాండోలను మోహరించారు.అక్కడ నుంచి అతడిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కేంద్ర కార్యాలయానికి తరువాత తీహార్ జైలుకు తరలించారు. ఇందుకోసం అధికారులు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని వినియోగించారు. దాంతోపాటు కొన్ని సాయుధ వాహనాలు కూడా ఉన్నాయి. అలాగే ఢిల్లీకి చెందిన ప్రత్యేక భద్రతా విభాగాన్ని అప్రమత్తం చేశారు. తహవ్వుర్ రాణా రాక నేపథ్యంలో ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేశారు.

ఈ బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు మార్క్ప్ మ్యాన్ వాహనాన్ని సిద్ధంగా ఉంచారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ సాయుధ వాహనం.. ఎలాంటి దాడినైనా తట్టుకొని నిలబడగలదు. దాడుల ముప్పు పొంచి ఉన్న వ్యక్తులను తరలించేందుకు భద్రతా సంస్థలు వీటిని ఉపయోగిస్తుంటాయి. ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నాడన్న ఆరోపణలపై 2009లో అమెరికాలో అరెస్టయిన రాణాను అప్పగింత ప్రక్రియలో భాగంగా దాదాపు 16 ఏళ్లకు భారత్‌కు తీసుకువచ్చారు. ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోన్న ఈ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నరేందర్ మాన్ నియమితులయ్యారు. ముంబయి దాడి వెనక పాకిస్థాన్ నాయకుల పాత్రను నిర్ధారించే దిశగా విచారణ ఉండనుందని తెలుస్తోంది. దాంతో పలు కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు

ముంబయిలో 2008లో జరిగిన ఉగ్రదాడితో భారత్ ఉలిక్కిపడిన సంగతి తెలిసిందే. 10 మంది ఉగ్రవాదులు సృష్టించిన మారణహోమం యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. 26/11 దాడికి సూత్రధారి అయిన పాకిస్థానీ అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్మన్ హెడ్లీకి రాణా చిన్ననాటి స్నేహితుడు. హెడ్లీ తండ్రి పాక్ దౌత్యవేత్త కాగా తల్లి అమెరికా దేశస్థురాలు, బాల్యంలో పాకిస్థాన్‌లో గడిపిన హెడ్లీ, రాణా చదివిన సైనిక పాఠశాలలో చదువుకున్నాడు. అనంతరం అమెరికా వెళ్లినప్పటికీ పాక్ ఉగ్రసంస్థతో హెడ్లీ సంబంధాలు కొనసాగించాడు. ఈ క్రమంలోనే బిజినెస్ కన్సల్టెంట్‌గా భారత్‌లో పలుమార్లు పర్యటించాడు. ఇతడికి తన ఇమిగ్రేషన్ సంస్థ తరఫున తహవ్వుర్ సాయం చేసినట్లు సమాచారం. ముంబయి దాడులు జరిగిన ఏడాది అనంతరం 2009 అక్టోబరులో అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ చేతికి రాణా చిక్కాడు. లష్కర్-ఏ-తాయిబాతోపాటు డెన్మార్క్ వార్తా పత్రిక కార్యాలయాలపై దాడికి కుట్ర పన్నాడనే అభియోగాలపై షికాగోలో అతడిని అరెస్టు చేశారు. అనంతరం లాస్‌ఏంజెలెస్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్లో నిర్బంధంలో ఉంచారు. ఉగ్రదాడికి సంబంధించి ముంబయి పోలీసులు 2008లో వేసిన తొలి ఛార్జిషీటులో రాణా పేరు లేదు. కేంద్ర దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) 2011లో వేసిన ఛార్జిషీట్లో మాత్రం అతడి పేరును పేర్కొంది. ఈ దాడికి ప్రధాన కుట్రదారుల్లో రాణాను ఒకడిగా తెలిపిన ఎన్ఐఏ.. 26/11 దాడికి సూత్రధారి అయిన పాకిస్థానీ అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్మన్ హెడ్లీకి రవాణా పరంగా, ఆర్థికంగా ఎలా సాయం చేశాడనే వివరాలను స్పష్టంగా వెల్లడించింది. దాడికి రెండేళ్ల ముందే లక్షిత ప్రదేశాల్లో హెడ్లీ రెక్కీ నిర్వహించినట్లు తెలిసింది.

రాణాను తీసుకువచ్చేందుకు దౌత్య ప్రయత్నాలు మొదలు పెట్టిన భారత్.. అతడిని అప్పగించాలని కోరుతూ అమెరికా ప్రభుత్వానికి 2019లో లేఖ రాసింది. అనంతరం అతడి అరెస్టు వారెంటును కోరుతూ 2020లో అభ్యర్థించగా కాలిఫోర్నియా కోర్టు అందుకు అనుమతించింది. భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక న్యాయస్థానాల్లో రాణా అనేక పిటిషన్లు దాఖలు చేశాడు. ఈ క్రమంలో శాన్ ఫ్రాన్సిస్కోలోని అప్పీల్ కోర్టు.. అప్పగింతపై ఆదేశాలు ఇవ్వడంతో చివరకు నవంబర్ 2024లో సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఆ రివ్యూ పిటిషనను ఈ ఏడాది జనవరి 21న అమెరికా సర్వోన్నత న్యాయస్థానం కూడా తోసిపుచ్చడంతో అతడిని భారత్‌కు అప్పగించడం అనివార్యమైంది.

# డీల్ కుదరకపోతే.. జరిగేదదే!

## - ఇరాన్‌తో అణు ఒప్పందంపై డొనాల్డ్ ట్రంప్




ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీనిపై శనివారం ఒమన్‌లో చర్చలు ప్రారంభమవుతాయి. ఈక్రమంలోనే ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ డీలకు అంగీకరించకపోతే.. సైనిక చర్యకు దిగుతామని హెచ్చరించారు. ఇరాన్ అణుఒప్పందానికి అంగీకరించకపోతే సైనిక చర్య ఉంటుందా..? అని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి ట్రంప్ బదులిస్తూ.. 'అవసరమైతే కచ్చితంగా ఉంటుంది. వారు న్యూక్లియర్ డీలు అంగీకరించకపోతే సైనిక చర్యకు దిగుతాం. ఇందులో ఇజ్రాయెల్ ప్రమేయం కూడా ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అణు ఒప్పందం కుదుర్చుకోవడానికి ఎంతో సమయం లేదన్నారు.

న్యూక్లియర్ డీల్‌పై శనివారం ఒమన్‌లో ఉన్నతస్థాయి చర్చలు ప్రత్యక్షంగా ఉంటాయని ట్రంప్ ఇటీవల పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ చర్చల్లో దౌత్యపరమైన ఒప్పందానికి టెహ్రాన్ నిరాకరిస్తే.. వారు పెద్ద ప్రమాదంలో పడిపోతారన్నారు. వారిపై పెద్దఎత్తున బాంబు దాడులు చేస్తానని బెదిరించారు. అయితే, ఇరాన్ దీనికి విరుద్ధంగా ప్రకటన చేసింది. అమెరికాతో పరోక్ష ఉన్నతస్థాయి చర్చలు మాత్రమే ఉంటాయని తెలిపింది.

ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడు ఇరాన్‌తో సంబంధాలు అంతంతమాత్రంగానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణుఒప్పందం నుంచి అమెరికా వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటినుంచి ఎన్నోఏళ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి. ఈక్రమంలోనే మరోసారి అణుఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తంచేశారు. అణుఒప్పందంపై ఇరాన్‌తో చర్చలు జరిపేందుకే ప్రాధాన్యమిస్తానని, ఎందుకంటే తాను ఆ దేశాన్ని దెబ్బతీయాలనుకోవడం లేదని పేర్కొన్నారు. ట్రంప్ ప్రత్యక్ష చర్చలను ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తిరస్కరించారు. పరోక్ష మార్గంలో చర్చలు జరిపేందుకు సిద్ధమని చెప్పారు. దీనిపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ అణుఒప్పందపై టెహ్రాన్ డీల్‌కు నిరాకరిస్తే.. బాంబు దాడులు తప్పవని హెచ్చరించారు. ఆ దేశం మునుపెన్నడూ ఎరుగనిరీతిలో ఇవి జరుగుతాయన్నారు. ఈ హెచ్చరికలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ తీవ్రంగా ఖండించారు. అగ్రరాజ్యం దాడులకు తెగబడితే ఎదురుదాడులు చేసేందుకు వెనకాడమని స్పష్టం చేశారు.

## యూఎస్‌లో భారత సంతతి సీఈవో అరెస్ట్

### వ్యభిచార గృహాలతో సంబంధాల అభియోగాలు



అమెరికాలో వ్యభిచార గృహాలతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో భారత సంతతి సీఈఓ అరెస్టయ్యారు. క్లీన్ వాటర్ స్టార్టప్ గ్రేడియంట్ సీఈఓగా పనిచేస్తోన్న అనురాగ్ బాజ్పాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు న్యూయార్క్ పోస్ట్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఆ వ్యభిచార గృహాల్లో గడిపి, ఎక్కువ మొత్తంలో చెల్లించిన క్లైంట్ల జాబితాలో ఆయన పేరు కూడా ఉందని బోస్టన్ ఏరియా కోర్టుకు సమర్పించిన పత్రాల్లో ఉన్నట్లు పేర్కొంది. వైద్యులు, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లకు చెందిన ప్రత్యేక క్లైంట్ల గ్రూప్‌లో అనురాగ్ పేరు ఉందని విచారణాధికారులు వెల్లడించారు. వీరు గంటకు 600 డాలర్లు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. వీరు ఎంచుకునే వారిలో ఆసియా మహిళలు ఉంటారని తెలిపారు. ఆ మహిళలు మానవ అక్రమరవాణా కారణంగా ఈ ఊబిలో చిక్కుకున్నారని భావిస్తున్నారు. ఈ వ్యవహారంలో తమ బాస్ పేరు ఉండటంతో గ్రేడియంట్ సంస్థ సిబ్బంది ఆందోళన వ్యక్తంచేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే సంస్థ మాత్రం అనురాగ్కు మద్దతు ప్రకటించడంతో పాటు న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని వ్యక్తంచేసింది.

### ఎవరీ అనురాగ్ బాజ్‌పాయ్..?

బోస్టన్‌లో గ్రేడియంట్ సంస్థను స్థాపించిన వారిలో అనురాగ్ ఒకరు. ఈ సంస్థ మురుగునీటిని శుద్ధి చేస్తుంది. 25 దేశాల్లో ఫార్మా, సెమీకండక్టర్, మైనింగ్, ఫుడ్ అండ్ బేవరేజ్ సంస్థలకు సేవలు అందిస్తోంది. ఈ క్రమంలో ఆయన క్లీన్‌టెక్ రంగంలో మంచి పేరు సంపాదించుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో పాఠశాల విద్యను పూర్తి చేసిన ఆయన.. 2006లో యూనివర్సిటీ ఆఫ్ మిస్సోరి-కొలంబియా నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా పొందారు. మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మాస్టర్స్ అనంతరం పీహెచ్‌డీ చేశారు. ఉప్పు నీటిని తాగునీటిగా మార్చడం, మురుగునీటిని శుద్ధి చేయడం పైనే ఆయన పీహెచ్‌డీ పూర్తిచేశారు. ఈ క్రమంలోనే 2013లో గ్రేడియంట్ కంపెనీని స్థాపించి.. ఒక బిలియన్ డాలర్ల సంస్థగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు.

## చైనీయులం.. బెదిరింపులకు లొంగం



చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్

చైనా దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్‌పై ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ తీవ్రంగా స్పందించారు. తాము చైనీయులమని.. కవ్వింపు చర్యలకు భయపడమని పేర్కొంటూ ఒక పాత వీడియోను పంచుకున్నారు. డ్రాగన్ దిగుమతులపై 125శాతం సుంకం విధిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై నింగ్ ఎక్స్ వేదికగా ఒక పోస్టు పెట్టారు. 'మేము చైనీయులం. కవ్వింపు చర్యలకు భయపడం. టారిఫ్ విషయంలో వెనక్కి తగ్గం' అని పేర్కొన్నారు. దీనికి ఆమె 1953నాటి వీడియోను పంచుకున్నారు. నాడు కొరియా యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ నాయకుడు మావో జెడాంగ్ ప్రసంగించిన వీడియో అది. అందులో 'ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో మేము నిర్ణయించలేం.. అది వాళ్ల (అమెరికా) ఇష్టం. ఇది ఎంతకాలం సాగినా మేము వెనక్కి తగ్గం. పూర్తిగా విజయం సాధించేవరకు పోరాడతాం' అని జెడాంగ్ పేర్కొన్నారు.

అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతోంది. డ్రాగన్ దిగుమతులపై ఉన్న 20 శాతం సుంకాలకు అదనంగా 34 శాతం విధిస్తున్నట్టు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశంనుంచి దిగుమతయ్యే వస్తువులపై 34శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. బీజింగ్ చర్యపై ట్రంప్ భగ్గుమన్నారు. చైనాకు డెడ్‌లైన్ పెట్టి.. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేదంటే 104 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. ఈ బెదిరింపుల నేపథ్యంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం సుంకం విధిస్తున్నట్లు బీజింగ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో చైనాపై మరో 50శాతం కలిపి మొత్తంగా 125 శాతం టారిఫ్‌ను విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇదిలాఉండగా.. ఇటీవల పలు దేశాలపై విధించిన సుంకాలపై ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. 90 రోజులపాటు ఆయా టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అయితే, వాటిపై 10శాతం సుంకాలు మాత్రం అమల్లో ఉంటాయన్నారు.

## భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం

### - భారత్‌కు స్లొవేకియా సంపూర్ణ మద్దతు



బ్రాటిస్లావా: ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత స్థానం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నానికి స్లొవేకియా పూర్తి మద్దతు ప్రకటించింది. రెండు రోజుల అధికారిక పర్యటనపై తమ దేశానికి బుధవారం విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసిన అనంతరం విడుదల చేసిన ఒక అధికారిక ప్రకటనలో స్లొవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని ఈ విషయాన్ని వెల్లడించారు. అంతకు ముందు పెల్లెగ్రిని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ స్వాగత సత్కార కార్యక్రమంలో భాగంగా స్లొవేకియా సాంప్రదాయ దుస్తులు ధరించిన ఒక స్థానిక స్త్రీ పురుషుల జంట రాష్ట్రపతికి రొట్టె, ఉప్పు (బ్రెడ్ అండ్ సాల్ట్) అందించి స్వాగతం పలికింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ తాను 140 కోట్లమంది భారతీయ ప్రజల శుభాకాంక్షలను తీసుకొచ్చానని ప్రకటించారు. స్లొవేకియాలో రాష్ట్రపతి ముర్ముకు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం లభించిందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. తన పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముర్ము అనేక అంశాలపై ద్వైపాక్షిక సంప్రదింపుల్లో పాల్గొంటారు. స్లొవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికో, జాతీయ కౌన్సిల్ స్పీకర్ రిచర్డ్ రాసిలతో కూడా ఆమె భేటీ అవుతారు. ఈ సందర్భంగా అనేక ఒప్పందాలపై ఇరుదేశాలూ సంతకాలు చేయనున్నాయి. రాష్ట్రపతి తన పర్యటనలో స్లొవేకియాలో టాటా మోటార్స్ ఏర్పాటు చేసిన జాగ్వార్ లాండ్ రోవర్ కర్మాగారాన్ని దర్శిస్తారు. ఈ కర్మాగారం భారత స్లొవేకియాల పారిశ్రామిక అనుబంధానికి ప్రతీకగా నిలిచింది.

## 184కు చేరిన మరణాలు

### - డొమింగో నైట్‌క్లబ్ పైకప్పు కూలిన ఘటన




డొమినికన్ రిపబ్లిక్ రాజధాని శాంటో డొమింగోలో ఒక స్థానిక నైట్ క్లబ్ భవనం పైకప్పు కూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తాజాగా మృతుల సంఖ్య 184కు చేరింది. ఇంకా శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయారు. జెట్సెట్ క్లబ్బులో మంగళవారం తెల్లవారుజామున ప్రసిద్ధ మురాంగే గాయకుడు రూబీపెరెజ్ పదర్శన ఇస్తున్నారు. కార్యక్రమం మొదలైన కొద్దిసేపటికే భవంతిపై నుంచి పొడి రాలడం ప్రారంభమైంది. కొద్ది సేపటికే పైకప్పు కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 184మంది మృతిచెందగా.. అనేకమంది గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకుపోయినవారిని బయటకు తీసేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నించారు. మృతుల్లో 54మందిని గుర్తించగా.. వారిలో 28మంది మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతి చెందిన వారిలో మురాంగే గాయకుడు రూబీపెరెజ్ కూడా ఉన్నారు. ఆయన మృతదేహాన్ని బుధవారం కనుగొన్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలాఉండగా.. తమ ఆత్మీయుల మృతదేహాలను త్వరగా తమకు అప్పగించాలని బాధితులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ ఘటన జరిగి రోజులు గడుస్తున్నా సహాయక చర్యలు నెమ్మదిగా సాగడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. అయితే, బాధితులు స్థిమితంగా ఉండాలని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు అభ్యర్థిస్తున్నారు.

## దంచికొట్టిన కేఎల్ రాహుల్..

# వరుసగా ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగో విజయం





ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ బ్యాటర్ కేఎల్ రాహుల్ అదరగొట్టాడు. కేఎల్ రాహుల్ 93 పరుగులతో అద్భుతంగా రాణించడంతో ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ముందుగా బౌలింగ్ ఎంచుకుని ఆర్సీబీని బ్యాటింగ్ కు ఆహ్వానించింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 163 పరుగులు చేసింది. అనంతరం 164 పరుగుల లక్ష్యంతో బరిలోకి ఢిల్లీ క్యాపిటల్స్ కేవలం 4 వికెట్లు కోల్పోయి 17.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. నాలుగు మ్యాచ్ ల్లో వరుసగా గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది.

దంచికొట్టిన కేఎల్ రాహుల్

ఢిల్లీ బ్యాటర్లు కేఎల్ రాహుల్(93ని, 53 బంతుల్లో 7 ఫోర్లుస 6 సిక్సులు), స్టబ్స్(38ని, 23 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్స్) అద్భుతంగా రాణించడంతో ఢిల్లీ సునాయాసంగా విజయం సాధించింది. ఢిల్లీ క్యాపిటల్స్ 13 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్ ను గెలుచుకుంది. ఈ సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ కు ఇది వరుసగా నాలుగో విజయం. ఆర్సీబీతో జరిగిన ఈ మ్యాచ్ లో లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ కు గొప్ప ఆరంభం లభించలేదుయ ఆర్సీబీ కేవలం 30 పరుగులకే ముగ్గురు ఢిల్లీ బ్యాటర్లను ఔట్ చేసింది. ఆ జట్టు కేవలం 58 పరుగుల స్కోరు వద్ద నాలుగో వికెట్ కోల్పోయింది. కానీ ఆ తర్వాత కేఎల్ రాహుల్, ట్రిస్టన్ స్టబ్ కలిసి ఆర్సీబీ చేతుల నుంచి విజయాన్ని లాక్కున్నాడు. బెంగళూరు బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 2 వికెట్లు పడగొట్టగా.. యశ్ దయాల్, సుయాష్ శర్మ తలో వికెట్ తీశారు.

ఢిల్లీ తరపున కేఎల్ రాహుల్ వరుసగా రెండో అర్థ సెంచరీ

తొలి వికెట్లు కోల్పోయిన తర్వాత కేఎల్ రాహుల్ కాస్త నెమ్మదిగా ఆడాడు. కానీ ఆ తర్వాత కేఎల్ రాహుల్ తన వేగాన్ని పెంచి ఒంటి చేత్తో మ్యాచ్ ను ఢిల్లీకి అనుకూలంగా మార్చాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపు కేఎల్ రాహుల్ 93 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. కేఎల్ రాహుల్ తన ఇన్నింగ్స్‌లో 53 బంతులు ఎదుర్కొని 7 ఫోర్లు, 6 సిక్సర్లు కొట్టాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున కేఎల్ రాహుల్ చేసిన ఈ ఇన్నింగ్స్ ఆ జట్టుకు ఒక సెంచరీ కంటే తక్కువ కాదు. ఈ మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ కూడా అద్భుతంగా రాణించడంతో ఢిల్లీ సులభంగా మ్యాచ్ గెలిచింది.

163 పరుగులు చేసిన ఆర్సీబీ

ఐపీఎల్ 2025 24 మ్యాచ్ టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 163 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ చాలా వేగంగా ఆరంభించింది. వారు కేవలం 4 ఓవర్లలో 60 పరుగులు చేశారు. మొదటి 4 ఓవర్లలో ఆర్సీబీ 62 పరుగులు చేసి ఒక వికెట్ మాత్రమే కోల్పోయింది. దురదృష్టవశాత్తు గొప్ప ఫామ్ లో ఉన్న ఫిల్ సాల్ట్ రనౌట్ అయ్యాడు. 17 బంతుల్లో 37 పరుగులు చేసిన తర్వాత నిష్క్రమించాల్సి వచ్చింది. అయినప్పటికీ సాల్ట్ తన పని తాను చేసి పెవిలియన్ కు చేరుకున్నాడు.ఆర్సీబీ ఓపెనర్లు ఫిల్ సాల్ట్(37), విరాట్ కోహ్లీ(22) దూకుడుగా ఆడారు. రజత్ పాటిదార్ 25, కృనాల్ పాండ్యా 18 పరుగులు చేశారు. చివర్లో టిమ్ డేవిడ్ 20 బంతుల్లో 37 పరుగులు చేశాడు. టిమ్ డేవిడ్ 2 ఫోర్లు, 4 సిక్సులతో మెరుపులు మెరిపించడంతో ఆర్సీబీకి ఓ గౌరవప్రదమైన స్కోరును సాధించగలిగింది. ఢిల్లీ బౌలర్లలో విప్రజ్ నిగమ్, కుల్దీప్ యాదవ్ తలో రెండు వికెట్లు పడగొట్టగా.. ముకేశ్ కుమార్, మోహిత్ శర్మ చెరో వికెట్ తీశారు.



## లాస్ ఏంజిలెస్ ఒలింపిక్స్‌లో

# క్రికెట్‌కు చోటు

### - ఏ జట్లకు అవకాశమంటే?

లాస్ ఏంజిలెస్ వేదికగా 2028 ఒలింపిక్ గేమ్స్ జరగనున్న సంగతి తెలిసిందే. అయితే చివరి సారిగా 1900లో ఒలింపిక్స్ లో క్రికెట్ జరిగింది. మళ్లీ ఇప్పుడు ఇన్నాళ్లకు అంటే, దాదాపు 128 ఏళ్ల తర్వాత ప్రతిష్టాత్మక లాస్ ఏంజిలెస్ ఒలింపిక్స్ లో క్రికెట్‌కు చోటు లభించింది. తాజాగా ఈ ఒలింపిక్స్ లో క్రికెట్‌కు సంబంధించిన మరో కొత్త విషయాన్ని అధికారికంగా ప్రకటించారు ఒలింపిక్స్ నిర్వాహకులు.

**ఆ ఫార్మాట్‌లో..**

ఈ లాస్ ఏంజెలిస్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు నిర్వాహకులు. మెన్స్, ఉమెన్స్ విభాగాల్లో 6 జట్లు చొప్పున పాల్గొననున్నాయి. ఒక్కో జట్టు నుంచి 15 మంది చొప్పున మొత్తం 90మంది క్రికెటర్లకు అనుమతినిస్తూ ఐఓసీ నిర్ణయం తీసుకుంది. టీ20 ర్యాంకింగ్స్‌లో ఉన్న టాప్-6 జట్లే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉందని తెలిసింది. అయితే అమెరికా హోస్ట్‌గా వ్యవహరిస్తోన్న నేపథ్యంలో వారికి మాత్రం నేరుగా ప్రవేశం దక్కే అవకాశం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. దీని బట్టి, మిగతా ఐదు స్థానాలకు మాత్రం ర్యాంకింగ్స్ లో జట్టు పోటీ పడాలి.

**ఒలింపిక్ రేసులో ఆ జట్లు ముందు..**

ప్రస్తుతం పురుషుల టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ టాప్ 5లో ఉన్నాయి. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, భారత్, దక్షిణాఫ్రికా జట్లు ముందున్నాయి. కానీ 2028 ఒలింపిక్స్ ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది కాబట్టి, ఈ ర్యాంకింగ్స్‌లో మార్పులు జరగొచ్చు.

**ఒలింపిక్స్‌లో భారత్ - పాక మ్యాచ్..**

ఒలింపిక్స్‌లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ జట్లు ఆడితే, అది క్రికెట్ అభిమానులకు అసలైన మజానిస్తోందన్న సంగతి తెలిసిందే. అయితే పాకిస్థాన్ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే, వారు టాప్ - 5లో చోటు సంపాదించుకోవడం కోసం గట్టిగానే పోటీ పడాల్సిన అవసరం ఉంటుంది. కాగా, చివరిసారిగా 1900 పారిస్ ఒలింపిక్స్ లో గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే.

# సీఎస్కే గెలుపు బాట పట్టాలంటే.. ఈ 3 కీలక మార్పులు అవసరం!

ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ ముంబై ఇండియన్స్ ను 4 వికెట్ల తేడాతో ఓడించి సీజన్‌ను ప్రారంభించింది. కానీ ఆ తర్వాత జట్టు వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై జట్టు ఈ సీజన్‌లో ఉన్నంత ఉత్సాహంతో, బలంతో ఆడినట్లు కనిపించలేదు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అనే మూడు విభాగాల్లోనూ జట్టు ప్రదర్శన పేలవంగా ఉంది. తాజాగా చెన్నై జట్టు కెప్టెన్ రుతురాజ్ గాయపడి సీజన్ నుంచి వైదొలగడం సీఎస్కేకు పెద్ద దెబ్బే.

ఈ సారి చెన్నై జట్టు రచిన్ రవీంద్ర, శివం దూబే వంటి కొంతమంది ప్రత్యేక ఆటగాళ్లపై ఎక్కువగా ఆధారపడి ఉన్నట్లు కనిపిస్తోంది. ఆ జట్టు కొంతమంది ఆటగాళ్లకు మంచి అవకాశాలు ఇచ్చింది. కానీ వారు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఇప్పుడు చెన్నై జట్టు తన తదుపరి మ్యాచ్ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో ఆడనుంది. సీఎస్కే ప్లేఆఫ్ రేసులో కొనసాగాలంటే ఈ మ్యాచ్ లో ఎలాగైనా గెలవాల్సిందే. దీనికోసం జట్టు తన ప్లేయింగ్ ఎలెవన్ లో కొన్ని మార్పులు చేయాల్సి రావచ్చు. కేకేఆర్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌లో చెన్నై జట్టు చేయగలిగే ఈ 3 మార్పుల గురించి తెలుసుకోండి.

**ముఖేష్ చౌదరి స్థానంలో గుర్జప్నీత్ సింగ్‌కు అవకాశం**

ఈ సీజన్‌లో ముఖేష్ చౌదరి ఇప్పటివరకు ఆకట్టుకునే ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. ఈ ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ కొత్త బంతితో ఎక్కువ వికెట్లు తీయలేదు. ఇటీవల అతని ఫామ్ ను పరిశీలిస్తే చెన్నై తదుపరి మ్యాచ్ లో అతనిని ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తొలగించే అవకాశం ఉంది. సీఎస్కే జట్టులో మరిన్ని ఎంపికలు ఉన్నాయి. వారిలో గుర్జప్నీత్ సింగ్ ఒకరు. గుర్జప్నీత్ సింగ్ ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు తమిళనాడు తరపున బాగా బౌలింగ్ చేశాడు. ముఖేష్ లాగే గుర్జప్నీత్ సింగ్ కూడా ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్.



**అశ్విన్ స్థానంలో శ్రేయాస్ గోపాల్‌కు ఛాన్స్!**

ఐపీఎల్ 2025 మెగావేలంలో చెన్నై సూపర్ కింగ్స్ రవిచంద్రన్ అశ్విన్ ను రూ.9.75 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ ఇప్పటివరకు అశ్విన్ తన ప్రదర్శనతో అంచనాలను అందుకోలేకపోయాడు. అశ్విన్ 5 వికెట్లు తీసుకున్నప్పటికీ ఎక్కువ పరుగులు సమర్పించుకున్నట్లు అనిపించింది. ప్రత్యర్థి బ్యాటర్లకు అడ్డుకట్ట వేయలేకపోయాడు. ఈ నేపథ్యంలో చెన్నై అశ్విన్ స్థానంలో లెగ్ స్పిన్నర్ శ్రేయాస్ గోపాల్‌కు అవకాశం ఇవ్వవచ్చు.శ్రేయాస్ గోపాల్ వికెట్ టేకింగ్ బౌలర్‌గా పేరుగాంచాడు. మిడిల్ ఓవర్లలో సమర్థవంతంగా రాణించగలడు. ఈ సీజన్ లో నూర్ అహ్మద్ మిడిల్ ఓవర్లలో బాగా బౌలింగ్ చేశాడు కానీ అవతలి ఎండ్ నుంచి మద్దతు లభించలేదు. శ్రేయాస్ గోపాల్‌ను జట్టులోకి తీసుకుంటే అతను నూర్ అహ్మద్‌తో కలిసి మంచి స్పిన్ ద్వయాన్ని ఏర్పాటు చేయగలడు. ఇది జట్టుకు ప్రయోజనకరంగా ఉంటుంది.

**విజయ్ శంకర్ స్థానంలో షేక్ రషీద్..**

ఇటీవలే దీపక్ హుడా స్థానంలో విజయ్ శంకర్ ను సీఎస్కే జట్టులోకి తీసుకుంది. కానీ అతను కూడా ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఢిల్లీ క్యాపిటల్స్ పై విజయ్ శంకర్ అర్థ సెంచరీ చేసినప్పటికీ ఆ ఇన్నింగ్స్‌లో త్వరగా పరుగులు సాధించలేకపోయాడు. జట్టు వేగంగా ఆడాల్సిన అవసరం వచ్చినప్పుడు అతను నెమ్మదిగా ఆడటం కనిపించింది. ఈ క్రమంలో చెన్నై అతని స్థానంలో 20 ఏళ్ల యువ ఆటగాడు షేక్ రషీద్ కు అవకాశం ఇవ్వగలదు. 2022 అండర్-19 ప్రపంచకప్ లో భారత్ తరపున షేక్ రషీద్ అద్భుతంగా రాణించాడు. అవసరమైనప్పుడు అతను వేగంగా పరుగులు సాధించగలడు. వికెట్లు త్వరగా పడిపోతే కూడా ఓపికగా బ్యాటింగ్ చేయగలడు. షేక్ రషీద్ మిడిల్ ఆర్డర్ లో సీఎస్కేకు మంచి ఆప్షన్ అని నిరూపించుకోగలడు.

చైతన్య రథం సినిమా

శుక్రవారం 11 ఏప్రిల్ 2025



# పూరి ప్రాజెక్టులో టబు

విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ తెరకెక్కించనున్న చిత్రంలో ప్రముఖ నటి టబు భాగమయ్యారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం తాజాగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. టీమ్ ఆమెకు స్వాగతం చెప్పింది. ఇందులో ఆమె పాత్ర కీలకంగా ఉండనుందని తెలిపింది. దర్శకుడిగా విజయాన్ని అందుకునేందుకు గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు పూరి జగన్నాథ్. ఇటీవల తెరకెక్కించిన 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్ చిత్రాలు బాక్సాపీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాయి.

'లైగర్' ఎఫెక్ట్‌వల్ల విజయ్ దేవరకొండతో మొదలు పెట్టిన 'జనగణమన' ఆదిలోనే ఆగిపోయింది. దీంతో హిట్ అందుకోవడమే లక్ష్యంగా విజయ్ సేతుపతితో కొత్త ప్రాజెక్ట్ ప్రకటించారు పూరి జగన్నాథ్. ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ సినిమాను ప్రకటించారు. పూరి కనెక్ట్స్ పతాకంపై ఇది నిర్మితంకానుంది. ఈ పాన్ ఇండియా మూవీ షూటింగ్ జూన్‌లో ప్రారంభం కానుందని ఇప్పటికే టీమ్ వెల్లడించింది. హీరోయిన్‌గా




టాలీవుడ్లో ఎంతో పేరు సొంతం చేసుకున్నారు నటి టబు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తున్నారు. 'అల.. వైకుంఠపురములో' తర్వాత తెలుగు దర్శకుడితో ఆమె వర్క్ చేస్తున్న చిత్రమిదే కావడం విశేషం.

## బ్లో అప్



శాన్వీ శ్రీవాస్తవ



# అంతా అడిగే ప్రశ్నే..

బెంగళూరు, ముంబయిలలో ఏది ముఖ్యమో చెప్పమంటే కష్టమన్నారు నటి దీపికా పదుకొణె. ఈ ప్రశ్నకు తాను ఎప్పటికీ సమాధానమివ్వలేనని చెప్పారు. తాజాగా తన ఇన్‌స్టాలో ఓ సరదా వీడియో పంచుకున్నారు. అందులో ఈ రెండు నగరాల గురించి మాట్లాడారు. "నా చిన్నతనమంతా బెంగళూరులోనే గడిచింది. నేను దాన్ని మిస్ అవుతున్నాను. అక్కడకు వెళ్లినప్పుడల్లా నా ఇంటికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. నా జీవితంలో ఎక్కువ భాగం అక్కడే గడిపాను. నా స్నేహితులంతా ఆ ఊర్లోనే ఉంటారు. నా స్కూల్, కాలేజీ అన్నీ బెంగళూరులోనే ఉన్నాయి. అందుకే అక్కడకు వెళ్లగానే అప్పటి రోజులు గుర్తుకు వస్తాయి. ఇక ముంబయి నాకు వృత్తిపరంగా జీవితాన్నిచ్చింది. ప్రస్తుతం ఇక్కడ నివసిస్తున్నా. అందుకే ఈ రెండు నగరాలు నాకు ఎప్పటికీ ప్రత్యేకమే. రెండింటిలో ఏది ఇష్టమో చెప్పమంటే చెప్పలేను. నా జీవితాన్ని ఈ రెండు నగరాలు ప్రభావితం చేశాయి" అని చెప్పారు. ఈ వీడియోకు తరచుగా అడిగే ప్రశ్న' అనే క్యాప్షన్‌ను దీపికా జోడించారు.

# మిగిలింది పాటొక్కటే..!

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. వశిష్ట డైరెక్ట్ చేస్తున్న చిత్రం పూర్తి సోషియో ఫాంటసీగా రానుంది.గతంలోనే మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసినా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. అయితే, ఇప్పుడు ఈ సినిమా ఆలస్యానికి కారణం ఏమిటనే విషయంపై సినీ సర్కిల్స్‌లో ఓ టాక్ వినిపిస్తోంది. విశ్వంభర చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్‌షూట్ మాత్రమే బ్యాలెన్స్ ఉందని.. దీనికి సంబంధించిన ట్రాక్‌ను మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఇప్పటికే రెడీ చేశారని తెలుస్తోంది. అయితే, ఇది మెగా స్టార్ చిరంజీవికి నచ్చలేదని.. అందుకే దీన్ని మార్చే పనిలో కీరవాణి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కంపోజిషన్ పూర్తికాగానే



పాటను షూట్ చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. స్పెషల్ సాంగ్‌లో చిరుతో పాటు ఎవరు డ్యాన్స్ చేస్తారనే విషయం ప్రస్తుతానికి సస్పెన్స్. సినిమాలో అందాల భామ త్రిష హీరోయిన్. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తుండగా జూలై 24న చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# కర్ణన్ డైరెక్టర్‌తో ధనుష్

తమిళ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తున్నాడు. 'కుబేర', 'ఇడ్లీ కడాయ్' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. వీటి తరువాత నెక్స్ట్ మూవీని ఎవరితో చేయబోతున్నాడనే విషయాన్ని తాజాగా రివీల్ చేశారు. తమిళ సెన్సేషనల్ డైరెక్టర్ మారి సెల్వ రాజ్‌తో గతంలో 'కర్ణన్' అనే బ్లాక్ బస్టర్ చిత్రాన్ని రూపొందించాడు ధనుష్. ఇక ఇప్పుడు వీరిద్దరి కాంబినేషన్‌లో మరో సినిమా రానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ధనుష్ కెరీర్‌లో 56వ చిత్రంగా రాబోతున్న సినిమా అనౌన్స్‌మెంట్‌ను ఇంట్రెస్టింగ్ పోస్టర్ ద్వారా వెల్లడించారు.'త్వరలోనే ఓ గొప్ప యుద్ధం ప్రారంభం కానుంది'అంటూ పోస్టర్‌కు క్యాప్షన్ ఇచ్చారు.దీంతో సినిమా ఎలాంటి బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతుందా?అనే ఆసక్తి అందరిలో ఉంది.ఈప్రెస్టీ జియస్ చిత్రాన్ని వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఇషారి కె.గణేష్ ప్రొడ్యూస్ చేయనున్నారు. మరి ధనుష్ ఈ సినిమాలో ఎలాంటి పాత్రలో నటిస్తాడా.. మారి సెల్వరాజ్ ఈ సారి ఎలాంటి కథను పట్టుకొస్తున్నాడా?అనేది తెలియాలంటే మరికొంతకాలం వెయిట్ చేయాల్సిందే.



# కామెడీ హారర్‌వైపు ఆర్జీవీ

వివాదాస్పద దర్శకుడిగా పేరొందిన రామ్ గోపాల్ వర్మ గతకొంత కాలంగా సరైన సినిమాలను తెరకెక్కించడం లేదని అభిమానులు భావిస్తున్నారు. కాంట్రోవర్సీలకే ప్రాధాన్యత ఇవ్వడంతో వర్మ తన ట్రాక్ పూర్తిగా తప్పారని అంటున్నారు. అయితే, గతంలో రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో మనం చూశాం. క్రైమ్, హార్రర్‌లాంటి జోనర్‌లలో వర్మ తన సత్తా చాటారు. అయితే, ఈసారి హార్రర్‌కు కామెడీని జోడించి ఓ చిత్రాన్ని రూపొందించనున్నట్టు వర్మ తెలిపారు. తన నెక్స్ట్ మూవీ హార్రర్ కామెడీగా రానుందని.. సత్య, కౌన్, శూల్ వంటి సినిమాల తర్వాత విలక్షణ నటుడు మనోజ్ బాజ్‌పాయ్‌తో మరోసారి తాను సినిమా చేయబోతున్నట్టు వర్మ అనౌన్స్ చేశాడు. ఇక ఈ సినిమా కథను కూడా వెల్లడించారు. ప్రజలకు భయం వేస్తే పోలీస్ స్టేషన్‌కు వెళ్తారు.. కానీ, అదే పోలీసులకు దెయ్యం కారణంగా భయం వేస్తే.. వారు ఎక్కడికి వెళ్తారు.. అనేది ఈ సినిమా కథగా రానుందట. 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే టైటిల్‌తో సినిమాను



రూపొందించనున్నాడు వర్మ. సినిమాలో అదిరిపోయే వీఎఫ్‌ఎక్స్ వర్క్స్ కూడా ఉంటాయని వర్మ తెలిపారు. మొత్తానిక ఓ ఇలాంటి జోనర్‌ను ఆర్జీవీ తొలిసారి టచ్ చేస్తుండటంతో అభిమానుల్లో సినిమాపై కాస్త ఆసక్తి మొదలైంది.

# రెండు ప్రాజెక్టులు క్లాష్ అవుతాయా?

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం 'కూలీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు లోకేష్ కనగ రాజ్ తెరకెక్కించటంతో మూవీపై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి. ఆగస్టు 14న వరల్డ్ వైడ్ రిలీజ్‌కు రెడీ అయింది. అయితే, అదే రోజున బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న క్రేజీ స్పై యాక్షన్ థ్రిల్లర్ సీక్వెల్ చిత్రం 'వార్-2' కూడా రిలీజ్‌కానుంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తోపాటు టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ నటిస్తున్నాడు.దీంతో ఆగస్టు 14న బాక్సాఫీస్ దగ్గర రజినీ వర్సెస్ ఎన్టీఆర్ క్లాష్ అనివార్యమైంది.కానీ, ఈ క్లాష్ వచ్చే ఏడాది కూడా ఉండబోతుందని సినీ సర్కిల్స్‌లో టాక్. రజినీకాంత్ తన నెక్స్ట్‌మూవీగా 'జైలర్-2'ని తెరకెక్కించనున్నాడు. నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్ట్ చేయనున్న ఈ సినిమా షూటింగ్‌లో రజినీ వచ్చే వారం జాయిన్ కానున్నాడట. అటు ఎన్టీఆర్ నెక్స్ట్ మూవీ దర్శకుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో తెరకెక్కుతుంది. ఈ సినిమా షూటింగ్‌లో ఎన్టీఆర్ ఏప్రిల్ 22 నుంచి జాయిన్ అవుతాడు. ఇలా ఒకే సమయంలో షూటింగ్ జరుపుకుంటున్న ఈ రెండు





సినిమాలు 2026 ఏప్రిల్‌లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నాయట. ఒకవారం గ్యాప్‌లో రెండు సినిమాలు బాక్సాఫీస్ దగ్గర క్లాష్ అవుతాయని సినీ సర్కిల్స్‌లో టాక్. అంటే.. 2025లోనే కాకుండా 2026లోనూ బాక్సాఫీస్ దగ్గర రజినీ వర్సెస్ ఎన్టీఆర్ వార్ జరగనుందన్న మాట. వార్‌ని ఫేస్ చేస్తాయా? డేట్స్ మారతాయా? చూడాలి!